నేటిధాత్రి®

నిత్యపఠనీయ వార్తల నిలయం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

తెలుగు వార్త పత్రిక

గురువారం 12-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 294 రూ॥ 6.00

మేడ్చల్ మల్కాజ్‌గిరి సమర్పించు, ఉమా గౌరీ క్రియేషన్స్ "సినిమా నాది- పెట్టుబడి నీది"?

వృత్తి వైద్యం.. ప్రవృత్తి లంచం!?

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- వైద్య వృత్తికే అవమానం... ప్రభుత్వ కొలువుకే కలంకం?
- అక్రమ సంపాదనతో సినిమా వ్యాపారం!
- మేడ్చల్ మల్కాజ్‌గిరి డిఎం అండ్ హెచ్ ఓ నిర్వాకం!?
- ఉమాగౌరీ..లంచాలే గురి?
- ఆమె డాక్టర్..ఆయన ప్రొడ్యూసర్!
- సినిమా తియ్యాలంటే ఆ మాత్రం వసూళ్లు తప్పని సరి?
- పుర్రెకో బుద్ధి జిహ్వకో రుచి!
- నేను సినిమా తియ్యాలే.. మీరు లంచాలియ్యాలే!
- వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ఉన్నతాధికారి!
- ఆసుపత్రులకు ఫోన్ చెయ్యాలే.. అనుచరులను పంపాలే!
- మేడ్చల్ మల్కాజ్‌గిరి ఆమె చేతుల్లో వుంది మరి!
- సినిమా తీయాలంటే పెట్టుబడి కావాలి?
- కోట్లలో పెట్టుబడి పెట్టి సినిమా తీయాలి!
- ఆమె ఎంత చెబితే అంత ముట్ట చెప్పాలే?
- ఆమె అనుచరులు అడిగినంత ఇవ్వాల్సిందే?



జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అవినీతి తిమింగలం?

అడిగినంత లంచం ఇవ్వకుంటే ఆసుపత్రి మూసేస్తాం!

మేడ్చల్.. మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి భారీగా వసూళ్లు?

హైదరాబాద్, నేటిధాత్రి:
మన సమాజంలో ప్రతి వ్యక్తికి వృత్తి, ప్రవృత్తి అనే రెండు అంశాలుంటాయి. వృత్తి అనేది ఉద్యోగ ధర్మం. వృత్తి ధర్మం. ప్రవృత్తి అనేది తన వ్యక్తిగతమైంది. అది సమాజికమైంది కావొచ్చు. సంతోషం కోసం ఎంచుకునేది కావొచ్చు. కాకపోతే వృత్తిని ప్రవృత్తికి జోడించడం ఎవరికీ అభ్యంతరం వుండదు. కాని పృవృత్తిని వృత్తిని అన్వయించడం అనేది స్వార్థంతో కూడుకున్నదౌతుంది. సమాజాన్ని మోసం చేయడమౌతుంది. అవినీతికి ఆస్కారమిస్తుంది. అవినీతి కోసం వృత్తిని ఫణంగా పెట్టడమౌతుంది. అలాంటిదే ఈ వార్త. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన డిఎంఅండ్ హెచ్‌వో తన వృత్తిని ప్రవృత్తి కోసం వినియోగిస్తుందన్న వార్తలు అనేకం వున్నాయి. ఆరోపణలున్నాయి. అనేక విమర్శలు నిత్యం తలెత్తుతూనే వున్నాయి. ఆమె వృత్తిపరంగా ఒక వైద్యురాలు. ప్రస్తుతం ఆమె వృత్తిలోనే ఉన్నతమైన అదికారిగా కొనసాగుతున్నారు. ఆమె ప్రవృత్తి సినిమాల నిర్మాణం. ప్రవృత్తిపరంగా ఆమెకు కళాపోషణ వుండడంతో తప్పు లేదు. ఆమె కళలకు ప్రాదాన్యతనివ్వడం తప్పుకాదు. ఆమె భర్త సినిమా నిర్మాత? అంటే వ్యాపారం. సినిమా నిర్మాణమనేది డబ్బుతో కూడుకున్న వ్యవహారం. ఆ సినిమాల కోసం పెద్దఎత్తున సొమ్ము కావాలి. ఆ సినిమాలు తీయడానికి ఉమాగౌరి తన ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని, ఆసుపత్రుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారనేది ఆమె మీద అనేక ఆరోపణలు వున్నాయి. తీసిని సినిమాలు ఏమిటో ఎవరికీ తెలియదు. ఎన్ని సినిమాలు తీశారో తెలియదు. ఎన్ని విడుదలయ్యాయో తెలియదు. కాని సినిమా నిర్మాత అనే ప్రచారం వుంది. సినిమాలు నిర్మాణం చేస్తున్నట్లు వార్తలున్నాయి. సినిమాలు నిర్మానం చేయాలంటే డబ్బు కావాలి. అది కూడా పెద్దఎత్తున సొమ్ము కావాలి. అందుకు డిఎంఅండహెచ్ఓగా విదులు నిర్వర్తిస్తున్న ఉమాగౌరి తన వృత్తి అడ్డం పెట్టుకొని లంచాలు వసూలు చేస్తూ సినిమా నిర్మానంకోసమంటూ చెబుతున్నట్లు కూడా అంటున్నారు. తెలంగాణలోనే మేడ్చల్. మల్కాజిగిరి అనేది నగరంలో భాగమైన పెద్ద జిల్లా. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలోని కొన్ని అంత్యంత ఖరీదైన ప్రాంతాలు కూడా ప్రస్తుతం ఆ జిల్లా పరిధిలో వున్నాయి. ఆ జిల్లా పరిధిలో అనేక ప్రైవేటు ఆసుపత్రులున్నాయి. ఆ ఆసుపత్రులు ప్రజలకు మెరుగైన వైద్యం చేస్తున్నాయా? లేదా? ప్రజలను మోసం చేస్తున్నాయా? లేక ప్రజలను పీడించు తింటున్నాయా? ఆ జిల్లాలో నకిలీ వైద్యులున్నారా? నకిలీ వైద్యులు ఆసుపత్రులు నడుపుతున్నారా? లేక ఆసుపత్రులు ఏమైనా దారుణాలకు ఒడిగడుతున్నాయా? అనైతిక వైద్యం సాగిస్తున్నాయా? ఆసుపత్రులకు అన్ని అనుమతులున్నాయా? సరైన మౌలిక సదుపాయాలున్నాయా? మందుల విషయంలో విలువలు పాటిస్తున్నారా? లేక నకిలీ మందులును రోగులకు అంటగడుతున్నారా? ఇలాంటి అనేక అంశాలను చూసుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూసుకోవడం డిఎంఅండ్‌హెచ్ఓ కర్తవ్యం. ఈ బాధ్యతలే ఉమాగౌరికి కాసుల పంట పండించేలా మలుచుకుంటోంది. అన్ని రకాల సౌకర్యాలున్నా సరే...మెరుగైన వైద్యాలు అందిస్తున్నా సరే..సమాజంలో మంచి పేరు వున్న ఆసుపత్రులైనా సరే..ఆమెకు లంచాలు సమర్పించాల్సిందే? ఇది ఆ జిల్లా పరిధిలో వున్న అనేక ఆసుపత్రుల నిర్వాహకులు చెబుతున్న మాట. అంతే కాదు ఆమె ఎంత ఇవ్వాలంటే అంత ముట్ట జెప్పాల్సిందే. లేకుంటే చర్యలు తప్పవని నోటీసులు ఇస్తారు. ఆసుపత్రిని సీజ్ చేస్తామని బెదిరిస్తారు? దాంతో విదిలేక, చెప్పుకునే దిక్కులేక ఆసుపత్రులు కూడా డిఎంఅండ్‌హెచ్ఓ అడిగినంత ముట్ట జెప్పుతున్న ఆసుపత్రులు అనేకం వున్నాయి. పైగా ఒక్కసారి కాదు, రెండు సార్లు కాదు, ఎన్ని సార్లు ఆమె డబ్బులు పంపమని చెబితే అన్ని సార్లు పంపాల్సిందే. లేకుంటే ఇబ్బందులు పడాల్సిందే? అందుకే ఆసుపత్రుల నిర్వాహకులు కూడా అలా డబ్బులు సమకూర్చుతున్నారు. ఉమా గౌరి భర్త ఆ సంపాదనను సినిమా నిర్మాణానికి ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఆసుపత్రులకు కూడా తాము సినిమా తీస్తున్నాం..డబ్బులు కావాలి. అని కూడా ఆమె చెబుతుందని కూడా అంటున్నారు. నిజానికి ఆమె డిఎంఅండ్‌హెచ్ఓ అనే ఉద్యోగానికి అర్హురాలు కాదనే విమర్శలు కూడా వున్నాయి. ఆమె సవిల్‌సర్జన్ కాదు. డిఎమ్‌అండ్‌హెచ్ఓ ఉద్యోగానికి ఖచ్చితంగా సివిల్ సర్జన్ అయి వుండాలి. కాని ఆమెకు ఆ అర్హత లేదు. అయినా ఆమె పూర్తి స్థాయి డిఎంఅండ్‌హెచ్ఓ కాదు. కేవలం ఇన్‌చార్జి మాత్రమే. దీపముండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సామెతను నిజం చేస్తున్నట్లున్నారు. అందుకే ఇష్టానుసారం లంచాలు వసూలు చేస్తున్నారు? ఆమె నిర్వర్తించాల్సిన విధి వేరు. ఆమె చేస్తున్న ఉద్యోగం వేరు. ఏడిపిహెచ్ఓ అనేది ఆమె చేయాల్సిన ఉద్యోగం. అంటే అదనపు జిల్లా ప్రజా ఆరోగ్య అదికారి. సినియర్ ప్రజా ఆరోగ్య అదికారిగా జిల్లా పరిధిలో వివిధ ప్రజారోగ్య కార్యక్రమాలు నిర్వహించాలి. కార్యకలాపాల ప్రణాళికలు రచించాలి. పర్యవేక్షించాలి. అంటే డిఎంఅండ్‌హెచ్ఓకు సహకరించాలి. ఇదీ ఉమాగౌరీ చేయాల్సిన బాధ్యత. ఆ బాధ్యతను ఆమె పక్కన పెట్టారు. ఇన్‌చార్జి డిఎంఅండ్‌హెచ్ఓగా విధులు నిర్వహిస్తూ, వసూళ్ల కార్యక్రమం నిర్వహిస్తున్నారని అంటున్నారు. పైగా ఆమె తన జీతంకోసం కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు కూడా ఆమె జీతానికి సంబంధించి మాత్రమే. కాని ఆమె తప్పుడు ప్రచారం చేసుకుంటూ తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందని చెప్పుకుంటున్నారని కూడా అంటున్నారు. 142జివో అనేది ఇంకా అమలులో లేదు. కాని అమలులోని జీవో పేరు చెప్పుకొని పబ్బం గడుపుకుంటున్నారు అని వైద్య శాఖలోనే చెప్పుకుంటున్నారు. కోర్టు ఈ విషయంలో ఉమా గౌరీ ఎందుకు అర్హురాలు కాదో చెప్పాలని కోర్టు అడిగిందే తప్ప, ప్రమోషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయలేదు. అయినా ఆమె ఇన్‌ఛార్జీ డిఎంఅండ్ హెఛ్ఓ అయ్యారు. అందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. కాకపోతే ఉమాగౌరికన్నా అర్హులు అనేక మంది వున్నారు. కాని ఆమెను కాపాడుతున్నది కేవలం కులమే అని కూడా అర్హులైన వాళ్లు చెబుతున్నారు. కులం గుణానికి పనికి రాకపోయినా, పదవులకు , అర్హత లేకున్నా అదికారాలకు పనికొస్తుందని మరోసారి ఉమా గౌరి విషయంలో రుజువైందంటున్నారు. ఉన్నతకులమైతే చాలు అర్హతలన్నీ పక్కకు పోతాయని నిరూపనైందంటున్నారు. కులమే అర్హతగా పదువులు పరుగెత్తుకుంటూ వస్తాయని ఈ విషయంలో కూడా తేలిపోయిందని అంటున్నారు. ఉన్నతకులమైతే చాలు ప్రమోషన్లకు కూడా అర్హత అవసరం లేదని అర్థం చేసుకోవచ్చు. కూటి కోసం కోటి విద్యలు అనేది పాత మాట. ఇప్పుడు కోట్లు సంపాదించడం కోసం కూటి విద్యలు అనేది కొత్త మాట. ఉద్యోగం అంటేనే ప్రజా సేవ. ప్రజా సేవకులు. కాని ఉద్యోగమంటే అదికారమనే పరిస్థితికి చేరుకుంటున్నారు. ఉద్యోగం అదికారం చెలాయించేందుకు అనే దృక్పథంలోకి వెళ్తున్నారు. ప్రజా సేవ గాలికి వదిలేసి, తమ వ్యక్తిగత ఎదుగదల కోసం వినియోగుకుంటున్నారనేది ఈ కథనంతో తేటతెల్లమౌతోంది. ఎలాగైనా కోట్లు సంపాదించాలి. ఎన్ని అడ్డదారులైనా వెతకాలి? అడ్డమైన దారులు ఎన్నైనా తొక్కాలి? ఎంతమందినైనా బెదిరించాలి? ఎలాగైనా మోసం చేయాలి? అవతలివారిని ఎంతైనా గోస పెట్టాలి. అధికారం చేతిలో వుంటే చాలు..పెద్ద కుర్చీలో కూర్చొని సేవ చేస్తే నాలుగు రాళ్లు రావు. ఈ కుర్చీకి న్యాయం చేస్తూపోతే రూపాయి రాదు? కుర్చి పేరు చెప్పి బెదిరిస్తే చాలు? వేలకు వేలు, లక్షలకు లక్షలు వచ్చి పడతాయి? కోట్లు కూడుతాయి? అని ఆలోచించే కుట్రల విద్యలే ఇప్పుడు కావాలి? అనే ధోరణితో కొంత మంది అదికారులు వ్యవహరిస్తున్నారు. అందుకు ఉమాగౌరీ మినహాయింపు కాదని సొంత శాఖ ఉద్యోగులే అంటున్నారు. ఈ విషయం సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు కూడా వెళ్లినట్లు విశ్వసనీయమైన సమచారం. ఈ మధ్య జరిగిన క్యాబినేట్ సమావేశంలో కూడా ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు కూడా తెలుస్తోంది. ఉమాగౌరినీ తొలగించక ఎందుకు ఉపేక్షిస్తున్నట్లు, కాలయాపన చేస్తున్నట్లు అని కూడా వైద్య శాఖ మంత్రిని కూడా సిఎం. ప్రశ్నించినట్లు కూడ తెలుస్తోంది. అయినా ఉమా గౌరీ తన తీరులో ఏ మాత్రం మార్పు రావడం లేదని కూడా చర్చించుకుంటున్నారు. ఎలాగూ ఆ కుర్చీ ఖాళీ చేయాల్సిన సమయం వస్తుంది. అప్పటి వరకు దోచుకొని దాచుకంటే చాలనుకుంటున్నట్లు వున్నారని అంటున్నారు. చూద్దాం. ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో? లంచాల విషయంలో దార్యప్పు చేస్తుందా? లేదా??? అనేది కాలమే నిర్ణయిస్తుంది.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

గురువారం 12-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 294 రూ॥ 6.00

గల్ఫ్ యుద్ధంతో సామాన్యుల గగ్గోలు

exclusive

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

TQRCG

హైదరాబాద్‌లో ఒక్కసారిగా గృహ వినియోగ గ్యాస్‌కు పెరిగిన డిమాండ్

- గ్యాస్ సరఫరా తగినంత లేక హోటల్ పరిశ్రమ లబోదిబో
- పెద్దమొత్తంలో చిన్న హోటళ్లు మూతపడే ప్రమాదం
- ఇప్పటికే గ్యాస్ ఎక్కువ అవసరమయ్యే వంటకాలను మెనూ నుంచి తొలగింపు
- గ్యాస్ అయిపోతే హోటళ్ల మూసివేత
- హోటల్ పరిశ్రమపై ఆధారపడే వేలాదిమంది ఉపాధికి గండం
- భయపడాల్సిన అవసరం లేదంటున్న ప్రభుత్వం
- క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నం
- వాణిజ్య సిలిండర్లకు కొరత
- గృహ వినియోగానికి మరో 25-30 రోజుల వరకు ఢోకాలేదు
- రోజుకు 2.3లక్షల సిలిండర్లు సరఫరా చేస్తున్నామంటున్న ప్రభుత్వం

హైదరాబాద్, నేటిధాత్రి:
గల్ఫ్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రస్తుతానికి దేశంలో పెట్రోల్ డీజిల్ ధరల్లో పెరుగుదల లేకపోవడం సామాన్యులకు వూరట కలిగిస్తున్న ప్పటికీ, యుద్ధం ఇదేమాదిరిగా కొనసాగితే పరిస్థితేంటన్నది అన్ని వర్గాల ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆందోళన. ఇదే సమయంలో అనవసర భయాలను పెంచే రీతిలో అవాస్తవాలు ప్రచారం కావడం కూడా కద్దు. ఇది ప్రజల్లో మరింత భయాందోళనలకు కారణమై, ఇంధన ఉత్పత్తులపై అనవసర డిమండ్ పెరిగి అనూహ్యంగా ధరలు పెరిగే ప్రమాదముంది. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో చమురు సరఫరాలు నిలిచిపోయాయన్న వార్తలు వస్తుండటం సామాన్యు లు ముందు జాగ్రత్త చర్యగా గ్యాస్ సిలిండర్లను వివపరీతంగా బుక్ చేసుకుంటుండటంతో ఒక్క సారి డిమాండ్ పెరిగిపోయింది. ఇప్పటికే గృహవాడకాలకు ఉపయోగించే సిలిండర్ ధర రూ. 913కు, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధర రూ.115కు పెరగడంతో, ఇవి మ రింత పెరుగుతాయేమోనన్న ఆందోళన సామాన్యుల్లో వ్యక్తమవుతోంది. ఫలితంగా ఎవరికి వారు ముందుజాగ్రత్త చర్యగా సిలిండర్లను బుక్ చేసుకుంటుండటంతో వీటి డిమాండ్ 50% పెరిగిపోయింది. హైదరాబాద్‌లో హోటళ్లకు సరఫరా చేసే సిలిండర్ల సరఫరా సక్రమంగా లేకపోవడం తో చాలా హోటళ్లు తాత్కాలికంగా మూతవడి, వ్యాపారం దెబ్బతింటుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని హోటళ్లలో దోశ, గారె, వంటి నూనె వాడకం ఎక్కువగా వుండే టిఫిన్లను నిలిపేసినట్లు వస్తున్న వార్తలు మధ్యతరగతి వారి ఆందోళనను మరింత పెంచే స్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు బ్యారల్‌కు 110 డాలర్లకు చేరిన ప్రభావం వివిధ దేశాలపై ప్రభావం చూపడం మొదలైంది. ఫలితంగా అమెరికా సహా యూరప్ దేశాలు, ఆసియా దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటడం మొదలైంది. విశేషమేమంటే హైదరాబాద్ నగరంలో ఇప్పటివరకు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా స్థిరం గా కొనసాగుతుంటడం కొంత వూరటనిస్తోంది. అయినప్పటికీ పెట్రో 'బాంబు' ఎప్పుడు పేలు తుందోనన్న భయం సామాన్యులను కునుకులేకుండా చేస్తోంది.

మధ్య ఆసియాలో జరుగుతున్న యుద్ధం ప్రభావం వల్ల చమురు ధరలు పెరిగితే, ఆ ప్రభావాన్ని మొట్టమొదట చవిచూసేది హోటళ్లే! ప్రస్తుతం గ్యాస్ సరఫరాలకు ఆటంకం కలుగుతున్న నేప థ్యంలో కేంద్రం, వాణిజ్య అవసరాలకు గ్యాస్ వాడకంపై కొన్ని పరిమితులు విధించడం గమనార్హం. దీని ప్రభావం ముంబై, బెంగళూరు వంటి నగరాల్లోని హోటల్ పరిశ్రమపై పడింది. పది నుంచి ఇరవై శాతం వరకు హోటళ్లు మూతపడే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇక తెలంగాణ విషయానికి వస్తే రాష్ట్రం మొత్తం మీద 1.3 కోట్లమంది గ్యాస్ వినియోగదార్లునున్నారు. నెల వారీగా సగటున రాష్ట్ర వ్యాప్తంగా 58 లక్షలనుంచి 60 లక్షల వరకు సిలిండర్ బుకింగ్స్ జరుగుతాయి. చమురు ఉత్పత్తి చేసే కంపెనీలు ఈ డిమాండ్‌ను తట్టుకోవడానికి రోజువారీగా 2.3లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నాయి. గత జనవరి నెలలో ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద 41.5 లక్షల కనెక్షన్లను పేద కుటుంబాలకు అందజేశారు. ఇక వాణిజ్య సిలిండర్ల విషయానికి వస్తే రాష్ట్రంలో 7.5లక్షల వాణిజ్య సిలిండర్ల వినియోగం జరుగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోనే 74వేల కంటే ఎక్కువ హోటళ్లు, రెస్టారెంట్లు వాణిజ్య సిలిండర్లను వినియోగిస్తు న్నాయి. ఇక రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన చిన్న, మధ్యతరహా హోటళ్లలో సగటు వాడకాన్ని పరిశీలిస్తే...30 మంది కస్టమర్ల సామర్థ్యమున్న హోటళ్లు సగటున నెలకు 25 సిలిండర్ల వరకు వాడతాయి. ఇక చిన్న పీజీ (హాస్టళ్లు, పేయింగ్ గెస్ట్)హోటళ్లు వారానికి ఒక్క సిలిండర్ మాత్రమే వినియోగిస్తాయి. ఇక మధ్య తరహా హోటళ్లు రోజుకు 4 నుంచి 6 సిలిండర్ల వరకు వినియోగి స్తాయి. స్టార్ హోటళ్లలో రోజుకు10 నుంచి 20 సిలిండర్ల వరకు వినియోగం వుంటుంది. హైటెక్ సిటీ వంటి రద్దీ ప్రాంతాల్లో పెద్ద రెస్టారెంట్లు సగటున రోజుకు 15 సిలిండర్లు వినియోగిస్తున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. గతంలో పెద్ద హోటల్ గ్రూపులు సగటున రోజుకు 30 సిలిండర్ల వినియోగించేవి!

ఇప్పుడు మధ్య ఆసియాలో యుద్ధం ప్రభావం వల్ల హోటళ్లు 75శాతం వరకు గ్యాస్ వినియోగాన్ని తగ్గించుకోవాల్సి వస్తున్నది. అంటే రోజుకు 15 సిలిండర్ల వాడకం జరిపే హోటళ్లకు ఇప్పుడు కేవలం 3 సిలిండర్లు మాత్రమే అందుతున్నాయి. ఈ నేపథ్యంలో చాలా హోటళ్లు గ్యాస్ పొదుపు కోసం, మెనూలోని కొన్ని అయిటంలను తగ్గించేస్తున్నాయి. గ్యాస్ కంపెనీలు ఇప్పుడు ఆసుపత్రులు, హాస్టళ్లకు, విద్యాసంస్థలకు ప్రాధాన్యతనిస్తున్నాయి. హోటళ్లు, పరిశ్రమలకు గ్యాస్ సరఫరాలో 50% కోత విధించగా, ఎరువుల కర్మాగారాలకు 40% కోత విధింపు కొనసాగుతోంది. ఇక రెండు సిలిండర్లు కలిగిన గృహ వినియోగదార్లు సిలిండర్ బుకింగ్‌కు 30 రోజుల వ్యవధి వుండాలన్న పరిమితిని విధించింది. ఇక ఒక సిలిండర్ వున్నవారు 21 రోజుల తర్వాత మాత్రమే బుకింగ్ చేసుకోవాలి. నెలలో గరిష్టంగా రెండు సిలిండర్లను మాత్రమే ఇస్తారు. ఇక వార్షికంగా 15 సిలిండర్లు మాత్రమే గృహవినియోగదార్లు వినియోగించుకోవాలి. గ్యాస్ కనెక్షన్ దుర్వినియోగం కాకుండా వుండటానికి ఈకేవైసీతో పాటు సిలిండర్ సరఫరా సమయంలో ఓటీపీ తప్పనిసరి చేశారు.

గ్యాస్ సరఫరా దెబ్బకు కుదైలైన హోటల్ రంగం ఇప్పుడు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తోంది. దోశలు, ఇతర వంటకాలకోసం ఇండక్షన్ స్టౌల వాడకాన్ని మొదలుపెట్టాయి. ఇక అన్నం వండటానికి ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్లను ఎంచుకుంటున్నాయి. ఇక బేకరీ ఐటమ్‌లు, గ్రిల్డ్ చికెన్ వంటి వాటికోసం ఎలక్ట్రిక్ గ్రిల్స్, కాంబి ఓవెన్లు వాడుతున్నాయి. కొన్ని ప్రత్యేక వంటకాలకు పాత పద్ధతులనే అనుసరిస్తున్నారు. ముఖ్యంగా హలీమ్ వంటకం తయారీకి, ఇప్పటికీ 90% కట్టెల పొ య్యినే వాడుతుండటం గమనార్హం. అందువల్ల వీటిపై గ్యాస్ సరఫరా ప్రభావం వుండదనే చెప్పాలి. ఇక పెద్దఎత్తున వంట చేసేవారు డీజిల్ ఆధారిత బర్నర్లను ప్రత్యామ్నాయంగా పరిశీలిస్తున్నా రు. సరఫరా లేని సమయాల్లో కొన్ని హోటళ్లు సిలిండర్లను రెట్టింపు ధరకు (రూ.3వేలు) కొనుగోలు చేస్తుండగా, గ్యాస్‌ను ఎక్కువగా వినియోగించే రవ్వదోసె, దోసె, పరోటా వంటి వంటకాలను మెనూ నుంచి కొన్ని హోటళ్లు తొలగిస్తున్నాయి. ఆర్డర్ లేని సమయంలో స్టౌవ్‌ను ఆన్‌లో వుంచకుండా నిలిపేస్తున్నారు. ఆవిధంగా స్టౌను ఆపకుండా వుంచే అలవాటునుంచి గ్యాస్ పొదు పు చర్యవైపునకు మళ్లుతున్నారు. గ్యాస్ అయిపోతే హోటళ్లను ముందుగానే మూసేయడం లే దా కొన్ని బ్రాంచ్‌లను మాత్రమే నడపడం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి నేపథ్యంలో తెలంగాణ హోటల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. పరిస్థితి కుదుటపడకపోతే హోటళ్లను పూర్తిగా బంద్ పెట్టే అవకాశం లేకపోలేదు. సాధారణంగా హోటళ్లలో 24 నుంచి 48 గంటలకు సరిపడా గ్యాస్ నిల్వలు మాత్రమే వుంటాయి. ఇప్పుడు సరఫరా నిలిచిపోవడం తో 90% చిన్న, మధ్య తరహా హోటళ్లు మూతపడే పరిస్థితి నెలకొంది.

ఈ కొరత పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రొపేన్, బ్యూటేన్‌లనుంచి ఎల్.పి.జి. ఉత్పత్తిని పెంచడానికి చమురు కంపెనీలు చర్యలు తీసుకోవాలని కేంద్రం ఇప్పటికే ఆదేశించింది. తెలంగాణ పౌర సరఫరాల అధికార్లు మాత్రం రోజుకు 2.3లక్షల సిలిండర్లు సరఫరా చేస్తున్నామని, భయపడా ల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రధానంగా పీజీ హోటళ్లకు (హాస్టళ్లు లేదా పేయింగ్ గెస్ట్ హోటళ్లు) సిలిండర్లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి హోటళ్లు అమీర్‌పేట్, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల్లో ఎక్కువగా వున్నాయి. ఇదిలావుండగా హైదరాబాద్‌లోని చమురు కంపెనీల్లో గృహావసరాలకు సిలిండర్లు పుష్కలంగా వున్నప్పటికీ, వాణిజ్య అవసరాలకు కొరత ఏర్పడింది. గృహ వినియోగదారులకు 25 నుంచి 30 రోజులకు సరిపడా నిల్వలున్నాయని అధికార్లు చెబుతున్నారు. ఇక వాణిజ్య సిలిండర్ల విషయానికి వస్తే, పాత స్టాక్‌నే ఇంకా వాడుతున్నారు. ఇది అయిపోతే ఇబ్బందులు తప్పవని హోటళ్ల సంఘంవారు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వాల భౌగోళిక రాజకీయాల మాట ఎట్లా వున్నా, ఈ యుద్ధం త్వరగా ముగియాలని సామాన్యులు కోరుకుంటున్నారు.

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

గురువారం 12-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 294 రూ॥ 6.00

పశ్చిమాసియా యుద్ధంపై
రాజకీయాలా
కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

తిరువనంతపురం, నేటిధాత్రి:
ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యంగా

12 లో

తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

- రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- సీఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక

శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

హాస్టళ్లపై గ్యాస్
సరఫరా ఎఫెక్ట్
తగ్గిన ఫుడ్ ఐటమ్స్ సరఫరా

హైదరాబాద్, నేటిధాత్రి:
మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.. ఈ అంశంపై హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిందని.. కావల్సినంత గ్యాస్ సరఫరా లేదన్నారు.. ప్రస్తుతం నగరంలో పదకొండు వేల హాస్టల్స్ ఉన్నాయని.. లక్షల మంది హాస్టల్స్‌లో ఉన్నారన్నారు.. ఎడ్యుకేషన్.. హాస్పిటల్‌కు సంబంధించిన హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్నారని చెప్పారు.. 'కమర్షియల్ గ్యాస్ ఇవ్వకుంటే.. డొమెస్టిక్ గ్యాస్ రోజుకి ఒకటైన ఇవ్వాలని కోరారు.. అధికారులతో మాట్లాడాం.. రెస్పాన్స్ లేదు.. గ్యాస్ ఎక్కువగా కన్సంప్షన్ అయ్యే ఫుడ్ ఐటమ్స్ తగ్గిస్తున్నాం.. చపాతి దోశ వంటి ఐటమ్స్ తగ్గిస్తామని చెప్పాం.. హాస్టల్స్ మూసేసే పరిస్థితి రాదని అనుకుంటున్నాం..' అని హాస్టల్ యాజమాన్యాలు వెల్లడించాయి.

వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

- డిసెంబర్ 9 లోపు కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి

ఖమ్మం, నేటిధాత్రి:
కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో

వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు. వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల్ర వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని

సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు. ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపా యాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు.

కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు.ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నా మన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం' అని పొంగులేటి అన్నారు.

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు

సంక్షేమం, అభివృద్ధిని
ప్రజల్లోకి తీసుకెళ్లండి

- రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, నేటిధాత్రి:
అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ

12 లో

స్పీకర్ ఓంబిర్లాపై
అవిశ్వాసంపై చర్చ

- విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్
- స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా

12 లో

ఆంధ్రాను
అప్పుల కుప్ప చేసారు

- ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి
- పెట్టుబడుల పేరుతో మభ్య పెడుతున్నారు
- అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్
- మీడియా సమావేశంలో బాబు పాలనపై జగన్ విమర్శలు

అమరావతి, నేటిధాత్రి:
చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్

12 లో

ఫిరాయింపులపై స్పీకర్
నిర్ణయం దారుణం
లోక్‌సభలో లేవనెత్తుతాం అన్న సురేశ్ రెడ్డి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి వెల్లడించారు. పార్టీ ఫి రాయింపుల

12 లో

తిరుమలపై అనకొండలను
పంపిస్తున్న జగన్

- ఆదిశేషుడి ముందు అనకొండలు ఏమీ చేయలేవు
- ఆనాడే పరకామణి చోరీ కేసును ఎందుకు తొక్కి పెట్టారు
- కమీషన్లు తీసుకోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా
- మాజీ టిటిడి ఛైర్మన్ భూమనకు భానుప్రకాశ్ సవాల్

తిరుపతి, నేటిధాత్రి:
తాడేపల్లి ఆదేవాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని, తిరుమలను లక్ష్యంగా చేసుకుని

12 లో

మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

▶▶పి ఎం శ్రీ జవహర్ నవోదయ నల్గొండ

చలకుర్తి క్యాంప్, నేటిధాత్రి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ జిల్లా పి ఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ చిలకుర్తి క్యాంపులో మహిళా ఉద్యోగులందరికీ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శంకర్ గారి ఆధ్వర్యంలో పూల మొక్కలు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ఈ సమాజంలో మహిళల యొక్క పాత్ర అన్ని రంగాలలో ముందు ఉండాలని ఉపాధ్యాయులు వారి యొక్క ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులైన ఓఎస్ జానకి ,చంద్రకళ, పి ఈ టి మంజుల రాధా, ఆర్ట్ విజయదుర్గ , టిజిటి ఇంగ్లీష్ రీమా, పి జి టి కెమిస్ట్రీ కళ్యాణి, పిజిటి హిస్టరీ మమత, పిజిటి ఇంగ్లీష్ రాఫవి , మహిళా కౌన్సిలర్ ప్రవంతి , కంప్యూటర్ సైన్స్ భాగ్య రేఖ, స్టాఫ్ నర్స్ నిర్మల, అటెండర్ అరుణమ్మ , మట్రన్స్ సరిత, విజయ, మరియు మెస్ వర్కర్స్ సాలమ్మ ,మంగమ్మ,ముత్తమ్మ మొదలగు మహిళా ఉద్యోగులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఉపాధ్యాయులైన భాస్కరాచారి, అమరలింగా చారి, సంతోష్ ,శేఖర్ శర్మ ,గురప్ప, విష్ణుశర్మ ,ఆచార్యులు, రాజేష్ ,మోహన్ , విష్ణు అమోల్ గోజే, మురళి, హేమంత్ , లక్ష్మయ్య తదితర ఉపాధ్యాయ ఉపాధ్యాయేత బృందం కలిసి మహిళా ఉద్యోగులను సన్మానించడం జరిగింది. ఆచార్యులు తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారని ఏదైనా సాధించగలరని గడిచిపోయిన కాలానికి ప్రస్తుత కాలానికి ఆడవాళ్ళ పాత్రను గురించి ప్రసంగించడం జరిగింది. విష్ణు శర్మ తెలుగు ఉపాధ్యాయులు స్త్రీ యొక్క గొప్పతనం గురించి 'యంత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్రదేవత' అంటూ కవిత్వాన్ని వినిపించడం జరిగింది. పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ స్త్రీ యొక్క గౌరవం గురించి సమాజంలో స్త్రీ యొక్క పాత్ర గురించి పాఠశాలలో మహిళా ఉద్యోగులు నిర్వర్తిస్తున్న విధులను గురించి ప్రసంగించడం జరిగింది. అలాగే శేఖర్ శర్మ మాట్లాడుతూ మగవారు లేకపోయినా ఆడవారు సంసారాన్ని సమాజాన్ని తన శక్తిని ఉపయోగించి ముందుకు తీసుకెళ్లగలుగుతుందని గౌతమ బుద్ధుని భార్య అయిన యశోదర గురించి చెప్పడం జరిగింది. అన్ని ఆలోచించగల ధైర్యం ఆడవారికి ఉంది అని శేఖర్ శర్మ సైన్సు ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది. అలాగే సత్యనారాయణ టీజీటీ హిందీ ఉపాధ్యాయులు తన యొక్క కవిత్వాన్ని వినిపించడం జరిగింది. గురప్ప మహిళా దినోత్సవాన్నీ పురస్కరించుకొని మాట్లాడుతూ తల్లిగా చెల్లిగా భార్యగా బిడ్డగా స్త్రీ యొక్క పాత్రను గురించి వివరించడం జరిగింది. సమాజంలో ఆడవారికి ఉండే పాత్రను గురించి అందరూ మాట్లాడారు తర్వాత మహిళా ఉద్యోగులందరికీ శాలువాలు మరియు పువ్వుల మొక్కలు ఇచ్చి వారిని సన్మానించారు.

క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు

▶▶విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి...

ఎంఈఓ కాలేరు యాదగిరి

కేసముద్రం, నేటిధాత్రి: క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు ఈనెల 13 వ తేదీ శుక్రవారం కేసముద్రం మండలానికి చెందిన విద్యార్థులకు కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ లోని క్రీడా పాఠశాలల్లో నాలుగవ తరగతిలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు 12వ తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, దీనికోసం టి జి ఎస్ ఎస్ తెలంగాణ ప్రభుత్వం అనే వెబ్సైట్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 తేదీ మధ్య జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.

పశువులకు గాలి కుంట టీకాలు వేయించాలి

మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్

భూపాలపల్లి, నేటిధాత్రి: మున్సిపాలిటీ పరిధిలోని జంగేడులో జాతీయ పశు వ్యాధుల నివారణ ఉచిత గాలికుంటువ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి ముఖ్యఅతిగా మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య పశువర్ధక డాక్టర్ తిరుపతి హాజరైనారు ఈ సందర్భంగా పశువులకు గాలికుంట టీకా వ్యాధులు వేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులలో కాళ్ళలో పుండ్లు ఏర్పడి నడవలేకపోవడం నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయకపోవడం ఈ వ్యాధి వలన తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం పని సామర్థ్యం తగ్గడం వల్ల రైతుకు అపారమైన ఆర్థిక నష్టం కలుగుతుంది. వారు అన్నారు 3 నెలలు పైబడిన అన్ని గోజాతి మరియు గేదెజాతి పశువులకు ఈ టీకాలు వేయించండి. ఈ టీకాలు చూడి పశువులకు కూడా సురక్షితమైనవి. టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు చెవిపోగు వేసి వాటి వివరాలు, పశుపోషకుల వివరాలు భారత్ పశు దాన యాప్ లో నమోదు చేయించండి. రైతులు, పశుపోషకులు అందరూ తప్పక మీ పశువులన్నింటికీ టీకాలు ఇప్పించుకుని మీ విలువైన పశుసంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకోగలరు. గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధిద్దాం- పశు ఉత్పత్తులకు విలువను పెంచుదాం వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

ద బెస్ట్ రైటర్ అవార్డు అందుకున్న జర్నలిస్టు సమ్మయ్య

భూపాలపల్లి, నేటిధాత్రి: సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తాళ్లపల్లి వెంకటసమ్మయ్య గౌడ్ ను, దబెస్ట్ రైటర్ ఆఫ్ దిఇయర్ 2026 అవార్డు డాక్టర్ రమేష్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది సికింద్రాబాద్ ఆర్డీసీ ఎక్స్ రోడ్ లో సిటీకల్చరల్ ఆడిటోరియం వేదికపై మంగళవారం రాత్రి ఆయనకు, ఈ విశిష్ట పురస్కారం అందుకోవడంతోపాటు ఘనంగా సన్మానం చేయడం జరిగింది 31డిసెంబర్ 2024నటివి సమ్మయ్య గౌడ్ అరుదైన గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,మండల కేంద్రమైన గణపురంకు చెందిన ఆయన గత 30 సంవత్సరాలకు మిశీచి ఇప్పటిదాకా వివిధ పత్రికలలో జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. ఇప్పుడు కొత్తగా ఆవిర్భవించిన నారద పత్రిక కు చీఫ్ బ్యూరోగా వ్యవహరిస్తున్నారు. సుమారు 200మించిన కథలు, సామాజిక హితం కోరి, చైతన్యవంతమైన అనేక స్ఫూర్తిదాయక గేయాలు, కవితలు కూడా రాసినఆయన చేసే సాహిత్య సేవను గుర్తించిన స్ఫూర్తి ఫౌండేషన్ నుంచి,దబెస్ట్ రైటర్ ఆఫ్ దిఇయర్ 2026గా,ఆయననీ సత్కారం అందుకున్నారు. ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరర్ అండ్ స్ఫూర్తి రీసెర్చ్ అకాడమి సంస్థ ఆయననీ అవార్డుకు ఎంపిక చేసి,శాలువతో ఘనంగా సత్కరించిశీది. సంస్థ ఫౌండర్,లయన్ డాక్టర్ ఆకుల రమేష్ , ఆయనీ అవార్డుకు ఎంపిక చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వుదయం పత్రిక, ఎడిటర్ సిరికొండ ఆగస్యన్,నారద పత్రిక సిఈఓ శ్రీనివాస్ లు అభినందించి సత్కరించారు.

సిససా ఆధ్వర్యంలో 17న ఉగాది కవి సమ్మేళనం

సిరిసిల్లటౌన్, నేటిధాత్రి: సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని పరాభవనామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని సిరిసిల్ల సాహితీ సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సమితి గౌరవ అధ్యక్షులు పోరండ్ల మురళి ధర్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17న గాంధీ నగర్ లోని శ్రీ భక్త ఆంజనేయ ఆలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే కవి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి హాజరు కానున్నారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే కవులకు రచయితలకు, ఉగాది పురస్కారంతో పాటు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉగాది కవి సమ్మేళనంలో కవులు,రచయితలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతోజు భాస్కర్, రచయితలు నేరోజీ రమేష్, సి.సా. స ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ఆక్రమణపై గ్రామస్తుల ఆందోళన, ట్రాక్టర్ స్వాధీనం

జహీరాబాద్, నేటిధాత్రి: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండలం రుకుమాపూర్ గ్రామంలో పురాతన ముస్లిం శ్మశానవాటికను ఆక్రమించే ప్రయత్నం జరిగినట్లు ఆరోపణలు రావడంతో జహీరాబాద్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అతర్ అహ్మద్ అక్కడికి తమ నాయకులతో చేరుకొని మరియు స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఆయన పత్రికేయులతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు తమ భూమికి మార్గం చేసుకునేందుకు శ్మశానవాటిక భాగాన్ని కూల్చివేసి ఆక్రమించేందుకు ప్రయత్నించారని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనలో ఉపయోగించిన ఒక ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రభు తెలిపారు. స్థానిక ముస్లిం ప్రతినిధులు, గ్రామస్తులు భూమిని రక్షించి, బాధ్యులపై కఠిన మైన అధికారిక చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుకు ఆహ్వాన పత్రికను అందజేసిన మేడ్చల్ మాజీ మంత్రి,

జహీరాబాద్, నేటిధాత్రి: మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తన 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కొణింటి మాణిక్ రావును ఆహ్వానించారు. చామకూరమల్లా రెడ్డి 50వ వివాహ వార్షికోత్సవం (స్వర్ణోత్సవం). ఈ కార్యక్రమం ఈ నెల 19న జరుగుతుంది. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ముకాంబిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ

నడికూడ, నేటిధాత్రి: మండలంలోని ఎంపి యూపిఎస్ పులిగిల్ల పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ పరికరాల పంపిణీ ముకాంబిక ఫౌండేషన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్సిల్స్,పెన్స్, ఎరేజర్లు,ఇతర ఎగ్జామ్ పరికరాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముకాంబిక ఫౌండేషన్ నిర్వాహకులు వరంగల్కు చెందిన దొడ్డ రమేష్ కుమార్,దేవా అరవింద్,సూర్యదేవర సదానంద,రమేష్,సిద్ధూ, ధీరజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ,విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం చాలా అభినందనీయమని తెలిపారు. సమాజంలో విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా, కవిత, ప్రదీప్,రమేష్,కార్తీక్ అంగన్వాడి టీచర్ సూరమ్మ పాల్గొన్నారు. పాఠశాల తరఫున ముకాంబిక ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

చిట్యాల మండలంలో నకిలీ డాక్టర్ క్లినిక్‌పై దాడి,

అర్హత లేని డాక్టర్ యాంటీబయాటిక్ స్టెరాయిడ్స్ ప్రయోగిస్తున్నారు.. 45 వేల విలువైన మందులు స్వాధీనం.

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలపేట గ్రామంలో నకిలీ వైద్యుడు నడిపిస్తున్న క్లినిక్‌పై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు. దాడిలో యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ సహా సుమారు 50 రకాల మందులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 45,000 వేలు గా అధికారులు తెలిపారు. అర్హతలేని వ్యక్తులు యాంటీబయోటిక్స్ మరియు స్టెరాయిడ్స్ విక్రయించడం ప్రజారోగ్యానికి ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది. ఇంకా మండల కేంద్రంలో అనేక క్లినిక్ ల పై పర్యవేక్షణ చేయాలని అర్హత లేని డాక్టర్లు ఎందరో ప్రజలపై యాంటీబయాటిక్ స్టిరాయిడ్స్ ఉపయోగించడం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడాల్సిన పరిస్థితి వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు, జిల్లా అధికారులు మండలంలోని అన్ని క్లినిక్లపై మండల షాపులపై పర్యవేక్షణ చేసి నకిలీ మందులు గుర్తించి నకిలీ డాక్టర్లను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామాలలో ప్రజలనుఅమాయకులను ఆసరాగా చేసుకుని నకిలీ డాక్టర్ తమ క్లినికులను విచ్చలవిడిగా నడిపిస్తున్నారని అర్హత లేని డాక్టర్లు మెడికల్ షాపులను నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలోని అన్ని మెడికల్ షాపులపై అన్ని క్లినిక్ ల పై పర్యవేక్షణ జరిపి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు

నాగర్‌కర్నూల్, నేటిధాత్రి: నాగర్ కర్నూల్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు పాల్గొని పరిశుభ్రత పారిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు ఎమ్మెల్యే గారు తానే స్వయంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ తో పాటు మున్సిపల్ స్టాఫ్ కలిసి చీపురు పట్టి శుభ్రత పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కోసం ప్రత్యేక లోగోను రూపొందించారని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా చర్చలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర వైస్ చైర్మన్ బాదం రమేష్ కౌన్సిలర్స్ వార్డ్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ ఏ ఈ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

అక్రమ పశువదశాల పట్టించుకోని అధికారులు.

▶▶అనుమతులు లేకుండా నిర్వహణ... ▶▶స్థానిక అధికారులతో కుమ్మక్కు..

▶▶మాంసం విక్రయ జీరో దందా..

జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ నియోజకవర్గం లోని నాల్కల్ మండలంలో అక్రమ పశువాదశాల కొనసాగుతున్న అధికారులు పట్టించు కోవడంతీలేదని తెలిసింది. న్యాల్కల్ మండలం మల్లీ గ్రామ శివారులో వెలసిన ఈ పశువర్ధశాల లో బర్రెలు ఆవులు ఎడ్లు వధించి వాటి మాంసాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పరిసర ప్రాంతమంతా దుర్గంధం వ్యాపించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ పశు వాదశాల కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉండటం వల్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ పశువాదశాల నుండి మాంసాన్ని హైదరాబాద్ బీదర్ జహీరాబాద్ తదితర ప్రాంతాలకు ఎగుమతి చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ పశువాదశాలలో పరిసర ప్రాంతాల్లో కాకుండా వేరే ప్రాంతాల్లో కూడా ఏవైనా పశువులు చనిపోతే వాటిని తీసుకువచ్చి వాటిని మాంసాన్ని కూడా ఎగుమతి చేస్తున్నారు. పశువుల తో పాటు కుక్కలను కూడా తీసుకువచ్చి వాటి మాంసాన్ని కూడా మేక మాంసంల హైదరాబాద్ తో పాటు వివిధ పట్టణాలకు మేక మాంసంల ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం. బీదర్ కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మల్లీ న్యాల్కల్ మండలం కు చెందిన శివారులో ఈ పశువాదశాల ఉండటం వల్ల ఎలాంటి సమాచారం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎవరైనా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వెళ్లి వాటి గురించి అడగగా వారిని బెదిరింపులకు గురి చేస్తూ గుండాయిజం చేస్తున్నట్లు పరిసర ప్రాంతాల ప్రజలు తెలిపారు. ఈ పశువాదశాల గురించి అధికారులకు గ్రామ ప్రజలు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పశువాదశాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఈ ప్రాంతానికి పోలీసులు కూడా వెళ్లడం లేదని అటువైపు కన్నెత్తి కూడా చూడరని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈ పశువాదశాల నుండి ప్రతిరోజు టన్నులకొద్దీ మాంసాన్ని వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నప్పటికీ ఇలాంటి ప్రభుత్వానికి టాక్స్ కూడా చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు కూడా గండి పడుతుంది. ఏది ఏమైనా పనికి జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి మల్లీ గ్రామంలో ఉన్న ఈ పశువాదశాలను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

జోరుగా అభివృద్ధి పనులు ప్రారంభం....

త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు....

జహీరాబాద్, నేతిధాత్రి: ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఝరాసంగం మండలం తుమ్మనపల్లి కుడు సంఘం గ్రామ సర్పంచ్ నాజియా అంజూమ్ షైక్ సోహైల్ గెలుపొందిన మూడు నెలల్లోనే గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నారు. ఎన్నికల సమయంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు వాగ్దానాలు ఇవ్వడంతో ప్రజలు ఆయనపై ఉన్న నమ్మకంతో అత్యధిక మెజార్టీతో సర్పంచ్గా గెలిపించారు. దీంతో ఆయన ఎన్నికల హామీలను యుద్ధ ప్రాతిపదికన గ్రామ సమస్యలను ఒక్కొక్క హామీని నెరవేర్చుతూ, గ్రామ ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నాడు. గ్రామంలో ఇప్పటికే కొన్ని పనులు మరికొన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రణాళికలు చేపడుతున్నాడు. అందులో భాగంగా తాజాగా కుడు సంఘం గ్రామంలోని పలు వార్డుల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యలను పరిష్కరించి నిధులు మంజూరు చేయించి గ్రామంలోని పలు వార్డుల్లో బోరు బావులు వేయించడం జరిగింది. అయితే గ్రామస్తులు తమ గ్రామ నాజియా అంజూమ్ షైక్ సోహైల్ ను ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాల సర్పంచులు కూడా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని ప్రశంసలు పొందాలని సూచిస్తున్నారు. తమ సర్పంచ్ ను ప్రోత్సహిస్తూ కృషి చేయాలని తుమ్మనపల్లి కుడు సంఘం గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

జైపూర్, నేటిధాత్రి: మహిళా సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,మండల తహసిల్దార్ వనజా రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధిహొఅధికారి సత్యనారాయణ గౌడ్ ,డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం,అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ క్రమంలో 30 లక్షల రూపాయల వ్యయంతో 3 గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 35 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్,పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు,పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి,బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.మహిళలు తాము చేపట్టినహొవ్యాపారాలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాయితీ గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానిహొహొఅర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందించడం జరుగుతుందని తెలిపారు.15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.జైపూర్ మండలంలో చేపట్టిన 1 వెయ్యి 250 మెగా వాట్లహొహొపవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని,ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలతో చెన్నూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహించడం జరుగుతుందని,అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని,ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం

మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పారిశుధ్యం,ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం, అర్బన్ అలైవ్,సంక్షేమం,పిల్లల భద్రత,వ్యవసాయం,విద్య, యువత,మహిళలు,పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండలంలోని 39 మంది కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని,మండలంలో ఇప్పటివరకు 375 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కలెక్టర్ కుమార్ దీపక్.....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులనుహొహొచేయడం జరిగిందని,తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3 శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై బి అశోకును కలిసిన సర్పంచ్

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలంలో నూతనంగా గణపురం ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బి.అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గణపురం గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక- శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, కో ఆప్షన్ సభ్యులు చోటేమియా. అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున గౌడ్, వడ్ల యాదగిరి, రమేష్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వ కలిసి శాలువగప్పి పుష్పగుచ్చం అందజేశారు

కొండాపూర్ విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్టు వితరణ

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం కొండాపూర్ గ్రామంలో ఈనెల మార్చి 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ కు హాజరు కాబోతున్న జడ్పీహెచ్ఎస్ కొండాపూర్ విద్యార్థులకు కొండాపూర్ వాస్తవ్యులుచాడ కృష్ణస్వామి ముదిరాజ్ ఎగ్జామ్స్ కిట్టును(,పాడ్స్ పెన్స్, పెన్సిల్స్, ఏరైజర్స్, షార్ప్ నర్స్, స్కేల్స్ పౌచెస్) సర్పంచ్ మద్దెల విజయ అశోక్ ముదిరాజ్ హెచ్ ఎం ఎం వి చారి ల చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మంచి జిపిఏ సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని శుభాకాంక్షలు తెలిపారు. హెచ్ఎమ్ తో పాటు బి తిరుమలరెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, బి రామకృష్ణ, ఆర్ సాంబయ్య గారలు వితరణ శీలికి పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

రైతులకు అవగాహన కార్యక్రమం

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో రైతులకు వ్యవసాయ కూరగాయల సాగు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందుకుగాను రైతు వేదికలో. ATM.(అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో. భూసార ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగం. ఆయిల్ ఫామ్. పకృతి .వ్యవసాయం. కూరగాయల. సాగు మీద. రైతులను ఉద్దేశించి రైతులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో. ADA. ప్రదీప్. మండల వ్యవసాయ అధికారి. సంజీవ్.ూజూ. క్లస్టర్ రైతులు. ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వీడలేమంటూ... విడిపోమంటూ...! వీడ్కోలు...!

పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

కేసముద్రం, నేటిధాత్రి: కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ హై స్కూల్ లో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 7వ వార్డ్ కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ పాల్గొని ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ కేసముద్రం విలేజ్ ప్రభుత్వ హైస్కూల్ లో ఎంతోమంది విద్యార్థులు పదో తరగతి పూర్తి చేసుకుని ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని మంచి విద్యాభ్యాసం అందించే గురువులు ప్రభుత్వ స్కూళ్లలోనే ఉన్నారని అన్నారు . ఓనమాలు నేర్చుకున్న విద్యాలయాన్ని పదో తరగతి ముగించుకొని ఈ విద్యాలయాన్ని విడిచి వెళ్లాలంటే విద్యార్థులు ఎవరు జీర్ణించుకోలేరని కన్నీటి పర్వతమే తోటి స్నేహితులను విడిచి ఎవరి దారిన వారు వెళ్లిపోవాల్సి వస్తుందని ఎంతో బాధ కలిగిన కానీ తీపి జ్ఞాపకాలతో కళాశాలలో చేరాల్సిందేనని ఏదో ఒక రోజు అందరూ ఒక వేదికను ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం కలుసుకోవాలని అప్పుడే స్నేహబంధాలు బలంగా ఉంటాయని పూర్వ విద్యార్థి నైన నేను నా అనుభవాలు మీకు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అంకుల్ షాపులు గ్రామంలో పది లక్షల ఈజీఎస్ విధులతో నిర్మించనున్న మహిళ సామాఖ్య భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని. ఇందులో భాగంగా మహిళా సమాఖ్య సభ్యుల సమావేశాలు మరియు వివిధ. గ్రామంలో ఏమైనా కార్యక్రమలకు. గ్రామస్తులకు. చిన్న చిన్న పండుగలకు గాని ఇక అనేకం ఏదైనా చేసుకోవడానికి. భవనం గ్రామంలో ప్రజలందరికీ ఉప యోగకరంగా ఉంటుందని అలాగే. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనుల్లో భాగంగా మహిళ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గ్రామంలో మహిళ సంఘాల వారు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్.అంచ శ్రీనివాస్ రెడ్డి. గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్. గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు వార్డు మెంబర్లు సావణ పల్లి బాలయ్య. రోడ్ల సుకన్య. రేగులరాజు. క్యారంపరిశు రాములు. ముదముత్తయ్య. బోను గాను. జమున.రేగుల రేఖ. కంకణాలలక్ష్మణ్. అంజయ్య..గర్రెపల్లిస్వరయ్య. గ్రామస్తులు .తదితరులు పాల్గొన్నారు

రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

చేర్యాల, నేటిధాత్రి: ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికలలో రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గారికి హైదరాబాద్ వారి నివాసంలో చేర్యాల మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి శ్రీనివాస్ కలిసి పూల బొకే, శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు రాబోయే బడ్జెట్ సమావేశాల్లో జనగాం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు కాటం సంజీవులు తదితరులు పాల్గొన్నారు

జహీరాబాద్ ఆస్తి, వాణిజ్య పన్నులు 31వ తేదీలోపు చెల్లించకపోతే కఠిన చర్యలు

జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి, వాణిజ్య పన్నులను ఈ నెల 31వ తేదీలోపు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ జైత్ రామ్ బుధవారం సూచించారు. పన్ను వసూలు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో లేదా ఇంటికి వచ్చే బిల్ కలెక్టర్లకు పన్నులు చెల్లించవచ్చు.గడువులోగా పన్నులు చెల్లించకపోతే తెలంగాణ మున్సిపల్ చట్టం-2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సూచన సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గానికి వర్తిస్తుంది.

రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన

జహీరాబాద్, నేటిధాత్రి: సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చాల్కి గ్రామంలో బుధవారం రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమం జరిగింది. జాతీయ ఆహార భద్రతా పథకం రాయితీలను ఉపయోగించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ సూచించారు.

పంట మార్పిడితో భూసారం పెరుగుతుందని సర్పంచ్ జనార్దన్ రెడ్డి తెలిపారు. చిరుధాన్యాల సాగుతో మెరుగైన దిగుబడి, భూసారం పెరుగుతాయని అధికారులు చెప్పారు. రైతులు కొత్త పద్ధతులు పాటించాలని సూచనలు అందాయి. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకురాలు

జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు.రాజ్యసభ సభ్యునిగా నియామకం పొందిన వేం నరేందర్ రెడ్డి గారు తెలంగాణ ఆకాంక్ష, అభివృద్ధి, నిమిత్తం, ప్రజా సమస్యలను పార్లమెంట్ వేదికగా బలంగా వినిపిస్తూ ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కారీక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకులు ప్రియాంక, షబానా పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.

ఎస్ఐ పి. సతీష్.

చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిట్యాల సబ్ ఇన్ స్పెక్టర్ పి. సతీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టరును పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఘటన వివరాలు:ఈరోజు కల్వపల్లి నుండి భూపాలపల్లి వైపు వెళ్తున్న ఒక ఇసుక ట్రాక్టరును పోలీసులు ఆపి తనిఖీ చేశారు. సదరు ట్రాక్టరుకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో, అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి ట్రాక్టరును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.నిందితుల వివరాలు:డ్రైవర్: గవాడే అమిత్ (తండ్రి: మాధవ్, వయస్సు: 29, నివాసం: మహారాష్ట్ర) ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసంగం లేదని స్పష్టం చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా అక్రమ ఇసుక రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన అంకి రెడ్డిపల్లె గ్రామస్తులు, రైతులు, నాయకులు..

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ రైతుల ఆధ్వర్యంలో హైదరాబాదులోని. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా. తంగళ్ళపల్లి మండలంలోని చుట్టుపక్కల మండల గ్రామాల ప్రజలు రైతుల కు. కాలేశ్వరంప్రాజెక్టు నుంచి కాలువ ద్వారా నీటిని అందించి రైతులను ఆదుకోవాలని. వారి కష్టాలు తీర్చాలని. తంగళ్ళపల్లి మండల కేంద్రం నుండి వివిధ గ్రామాల నుండి రైతులు నాయకులు యువకులు తదితరులు తరలి వెళ్లి మన. కొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో. సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ సూచనల మేరకు. ఏఎంసి డైరెక్టర్.పొన్నాల. పరుశరాములుఎలుక పల్లి శ్రీనివాసు. మరియు మన.కొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ. ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రజా భవన్ లో.తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క ను. కలిసి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజల రైతుల నీటి సమస్యలు వారికి సాగునీరు అందకపోవడంతో రైతులు. సాగు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని. కాలేశ్వరం.ప్రాజెక్టు ద్వారా కెనాల్ కాల్వ ద్వారా నీరు అందే విధంగా కాలువ పనులు పూర్తిచేసి రైతులకు నీరు అందించే విధంగా వాళ్ళ బాధలు కష్టాలు నెరవేర్చాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభించేల.అధికారులతో చర్చించి అధికారూలను ఆదేశించి రైతులకు నీరు అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటానాని. ఉపముఖ్యమంత్రిని కలిసిన వారందరికీ రైతులందరికీ హామీ ఇచ్చారు. ఇందుకుగాను రైతులు గ్రామాల ప్రజల తరఫున నాయకుల తరఫున ఇట్టి విషయంపై స్పందించి రైతులకు సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. ఎ.ఏం. సి. డైరెక్టర్లు. రైతులు. ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల, నేటిధాత్రి: రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లాహోమార్కెటింగ్ అధికారి షహబుద్దీన్,మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ,వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్,డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్ గా మహేష్,ప్రసాద్ తివారి,వైస్ చైర్ పర్సన్ పాపిరెడ్డి,కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగాహోరాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2 లక్షల రూపాయల వరకు రుణం గల రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో 23 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.రైతు భరోసా పథకంలో భాగంగా 9 వేల కోట్ల రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతుల వద్ద నుండి అధిక మొత్తంలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో బస్ డిపో ఏర్పాటులో భాగంగా భూ వివాదాన్ని త్వరగా పరిష్కరించి డిపో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు ప్రస్తుతం నడిపిస్తున్న బస్సులకు అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో నీటి పారుదల ప్రాజెక్టు ఏర్పాటు,ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చేపడుతున్న చర్యలలో భాగంగా అమృత్ పథకం అమలు చేస్తూ నీటి ట్యాంకులు,పైప్ లైన్ ల పనులు కొనసాగుతున్నాయని, తద్వారా ఇంటింటికి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.వచ్చే వేసవిలో నీటి సమస్య లేకుండా 45 కోట్ల రూపాయల ప్రతిపాదనలతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ట్యాంక్ బండ్ వరకు రహదారి విస్తరణ పనులు త్వరలోనే చేపడతామని, ఈ క్రమంలో వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో నగర అభివృద్ధి నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడతామని,చెన్నూర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ ప్రతినిధులు రైతు సమస్యలపై నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని,రైతులకు అవసరమైన పంట మెలకువలు, పంట మార్పిడి విధానం,వాణిజ్య పంటల సాగు,పంట ఉత్పత్తుల విక్రయం ఇతర అంశాలలో రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్,డైరెక్టర్లు,సభ్యులు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సంక్షేమం దిశగా కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం,పత్తి ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిర్ణీత మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని,ఈ క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ పట్టణంలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నేపథ్యంలో జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరీక్ష పాడ్,పెన్నులను పంపిణీ చేసి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ

ఆసుపత్రి నిర్మాణ మండలం పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు.గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి భోజనశాల,పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ కు పునాది

ఎంజేపి గురుకుల పాఠశాల తనిఖీలో సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు

ఎస్సీ బాలుర వసతిగృహం తనిఖీలో అపరిశుభ్రతపై ఆగ్రహం

మొగుళ్లపల్లి, నేటిధాత్రి: నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే విద్యార్థుల భావి భారత భవిష్యత్తుకు మంచి పునాది వేయవచ్చని మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు అన్నారు. బుధవారం ప్రజా పాలన..ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా ఎంపీవో సుభాష్ చంద్రబోస్ తో కలిసి ఆమె జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంజేపి గురుకుల పాఠశాలను మరియు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల వసతి, ఆహార ఏర్పాట్లు, పరిసరాల పరిశుభ్రత పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా..విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంజేపి గురుకుల పాఠశాల సమస్యలను పాఠశాల ప్రిన్సిపాల్ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా..ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించగా..వసతి గృహం మొత్తం అపరిశుభ్రంగా ఉండడంతో ఆమె వార్డెన్ పై మండిపడి వెంటనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

మార్చి 15న హమాలి మహాగర్జనను జయప్రదం చేయండి

సిరిసిల్లటౌన్, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మందికి పైగా అమాలి కార్మికులు పని చేస్తున్నారు.లోడింగ్ అన్ లోడింగ్ శ్రమదోపిడి చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హమాలీల కీలకపాత్ర పోషిస్తున్నారు. మార్కెట్ యార్డులు పెన్టి సైడ్ గోదాములు సిమెంట్ గోదాంలో ధాన్యం సేకరణ కేంద్రాలు వ్యాపార స్థలాలలో కార్మికుల పనిచేస్తున్న అంత శ్రమిస్తున్న అమాలి కార్మికుల జీవితాలలో మెరుగుదల లేకపోవడం అమ్మాయి కార్మికులకు కుటుంబాల చిన్న వయసులోనే తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు గత ప్రభుత్వం హమాలీ కార్మిక గురించి పట్టించుకోరు నా పాపను పోలేదు అమాలి కార్మికులకు సమాన పనికి సమాన వేదం కూడా అమలు కాలేదు రావడం వల్ల మొత్తం అమాలి కార్మికుల పోటీ పెరిగింది. అమాలి కార్మికులకు అందే వేతనాలు మరింతగా పడిపోయే పరిస్థితి ఏర్పడ్డది ఇప్పుడున్న ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవడానికి తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ అనేక రూపాలలో కృషిచేసినది మన యూనియన్ నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవడానికి మన సమస్యలను ప్రభుత్వం ప్రజాదృష్టికి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ అమాలి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి మార్చి15 న నిర్వహించబోయే హమాలీ మహా గర్జన ను హనుమకొండ, వరంగల్ పట్టణంలో నిర్వహించబోయే సభను హమాలి కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. అన్నాడి వెంకట్ రెడ్డి తెలంగాణ అమ్మవారి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, జంగా సంపత్ యాదవ్ పెద్దపల్లి జిల్లా బాధ్యులు కామ భూమయ్య పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి, కొమ్ము మధుకర్ కరీంనగర్ జిల్లా బాధ్యులు, ఎడ్ల విశాన్ సిరిసిల్ల జిల్లా బాధ్యులు, నగునూరి భాను సిరిసిల్ల హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు, కులిపురం రమేష్ ఉపాధ్యక్షులు, గడ్డి దేవయ్య కోశాధికారి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

మేడ్చల్, నేటిధాత్రి: పారిశుధ్యం, పరిశుభ్రతలను తూచా తప్పకుండా పాటించాలని అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రజాపాలన- ప్రగతి పాలన లో భాగంగా తుర్కపల్లి వార్డులో హోటల్ లను సందర్శించి పరిశుభ్రత, పారిశుధ్యం పాటిస్తున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు. పరిశుభ్రత పాటించని తుర్కపల్లి లో 2, మజీద్ పూర్ లోని ఓ హోటల్ కి 30000/- జరిమానా విధించారు. ఆలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హోటల్స్ యాజమాన్యం పరిశుభ్రత పాటించాలని సూచించారు. తుర్కపల్లి తండాలో పారిశుద్ధ్య పనులు నిర్వహించి రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ ఆర్ఓ వేణుగోపాల్, ఇంచార్జ్ ఆర్ఐ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

5 క్వింటాల మిర్చి..దొంగతనం

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండల కేంద్రానికి చెందిన రాకం ఆదిరెడ్డి చేన్లో ఐదు క్వింటాల మిర్చి గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగిలించిన మిర్చి దొంగలను పట్టుకుని ప్రభుత్వం న్యాయం చేయాలని అధికారులను కోరినారు.

అభివృద్ధి లో ముందుకు సాగుతున్న సర్పంచ్ నక్కరాజేశ్వరి రాజయ్య

ముత్తారం, నేటిధాత్రి: ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామంలో ఎస్సి కాలనీ లో వాటర్ ట్యాంక్ ను సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య ఓపెన్ చేయడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన ఎస్సీ కాలనీ లో గత మూడు వాటర్ ట్యాంక్ నిర్మించి ఓపెన్ చేయకుండా కలెక్షన్లు ఇయ్యకుండా అలాగే ఉంచారు సర్పంచ్ ప్రజలు ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకొని చొరవ తీసుకొని వచ్చేది వేసవి కాలం ప్రజలకు ఇబ్బంది కలగకూడదని ఓపెన్ చేయడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో , పంచాయతీ సెక్రటరీ బద్రి నాయక్ , వార్డ్ నెంబర్లు శ్రీశైలం మెంత్రి నర్సయ్య కాలనీ ప్రజలు మంథని రాజు సతీష్ నాని సమ్మయ్య రాచర్ల రమేష్ ఏకు సమ్మయ్య సతీష్ లు పాల్గొన్నారు

క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాదించాలి

▶▶మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి.. ▶▶దేవరయాంజాల్లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పరీక్ష ప్యాడ్ల పంపిణీ

మేడ్చల్, నేటిధాత్రి: ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాదించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. గ్రేటర్ మల్కాజ్ గిరి కార్పొరేషన్ పరిధిలోని దేవరయాంజాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షలను శ్రద్ధతో రాసి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం దాత, బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి తమ తండ్రి బర్రెంకబాయి దేవేందర్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, జామెట్రీ సెట్స్ అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సహాయం చేస్తూ ప్రోత్సహిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యం బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డినీ శాలువాతో సత్కరించి అభినందించారు. 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి, సామాజిక సేవకుడు బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ నాయక్, రమేశ్ చంద్ర, శ్రీనివాస్, శశిరేఖ, హేమలత, మంజులత, నిర్మల, జ్యోతి, నాగలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భాగస్వాములు కావాలి

మేడ్చల్, నేటిధాత్రి: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రజలు భాగస్వాములు కావాలని వైస్ చైర్మన్ మోర్సుభాయి శశి రేఖ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బుధవారం కొల్తూరు వార్డు కార్యాలయం వద్ద శ్రమదానంలో రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మేనేజర్ ఉషా, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ గౌతమి, రాజేశ్వర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, వార్డు కౌన్సిలర్లు మహేశ్వరి, జ్యోతి, రమేష్, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, గ్రామస్తులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండలం అంగన్వాడి వెలిశాల సెక్టర్ పరిధిలోని కిష్టయ్య పల్లి లో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న బోయిని ఝాన్సీ మార్చి 2 సోమవారం రోజున అనారోగ్యంతో పరమపదించారు. కాగా అంగన్వాడి టీచర్ పరమపదించిన విషయాన్ని తెలుసుకున్న అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన ఆధ్వర్యంలో వెలిశాల సెక్టార్ పరిధి అంగన్వాడి టీచర్లు, ఆయాలు సంయుక్తంగా మృతురాలి కుమార్తెలకు 20వేల నగదును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన మృతురాలి కుమార్తెలతో మాట్లాడుతూ మీకు అండగా మేమున్నామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలిశాల సెక్టర్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ క్రీడోత్సవాలు..

▶▶ఎమ్మెల్యే జిఎంఆర్, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి.. ▶▶రేపు జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వేలాది మంది మహిళలతో నియోజకవర్గస్థాయి మహిళా దినోత్సవ వేడుకలు..

పటాన్‌చెరు, నేటిధాత్రి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలు రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఎమ్మెల్యే జిఎంఆర్ గూడెం యాదమ్మ తో కలిసి స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పటాన్ చెరు పట్టణం వేదికగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.నిత్యం కుటుంబ నిర్వహణ,ఉద్యోగం వంటి బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా ఉండే మహిళల కోసం క్రీడోత్సవాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈనెల 12వ తేదీ గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు,మున్సిపాలిటీలు, డివిజన్ల పరిధిలోని మహిళలందరూ వేడుకల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.క్రీడోత్సవాల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, విజయ్ భాస్కర్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి,హారిక విజయ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు,మహిళలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

▶▶సంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

జైపూర్, నేటిధాత్రి: మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నతమైన ఆశయాలతో జీవితంలో రాణించాలంటే పాఠశాల విద్యనే పునాదిగా ఉంటుందన్నారు. తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల మంచి మాటలను పాటించాలన్నారు.పదవ తరగతి పరీక్షల్లో నిర్భయంగా సమాధానాలు రాయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రమేష్, కె.రమేష్ బాబు,పి.మంజుల,ఏం.విజయక్ష్మి, ఎం.సత్తిరెడ్డి,బి.నవీన్ కుమార్,జి. సంధ్యారాణి,ఎన్. పద్మ,జి.రవీందర్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు సర్పంచులకు శిక్షణ కార్యక్రమం

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం పరిషత్ అభివృద్ధి అధికారి. సమాచార విషయం తెలియజేయు.నది. ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రణాళికలో. 99.ల రోజులలో భాగంగా. నూతనంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు సర్పంచులు. ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించ.నందున. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం. తంగళ్ళపల్లి మండలంలోని. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర. వ్యవసాయవిద్యాలయం. జిల్లెల్ల కాన్ఫరెన్స్ హాలులో. ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. రోజు అనగా. 12. 03. 2026. రోజున. ఒకరోజున. శిక్షణ కార్యక్రమం.ఏర్పాటు చేయడమైనది. కావున తంగళ్ళపల్లి మండలంలోని. సర్పంచులు ప్రజా ప్రతినిధులు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం జిల్లాలో. ఉదయం. 9. గంటల .30 .నిమిషాలకు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి హాజరై. విజయవంతం చేయగలరని. తెలుపుతూ. MPDO. తంగళ్ళపల్లి .మండల అభివృద్ధి అధికారి. లక్ష్మీనారాయణ.

పశువదశాలకు అధికారుల అండ .....

అమ్మేమ్యాలకు జీ హుజూర్....మరో అల్లానగా మారనున్న మల్గీ..

జహీరాబాద్,నేటిధాత్రి:జహీరాబాద్ మార్చి 11 జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండలంలో కొనసాగుతున్న పశు వధ శాలకు అధికారుల అండ ఉండడంతో వారి పనులు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది, అధికారుల అండదండలు మెండుగా ఉండడంతో ఆ కంపెనీ వైపు ఎవరు కూడా కన్నెత్తి చూడడం లేదు. ఈ కంపెనీలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ పేరుతో వెలసినప్పటికీ దానిలో మాత్రం పశువులను వధించి వాటి మాంసాన్ని ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారు. గ్రామపంచాయతీకి గాని ఎలాంటి టాక్సు చెల్లించడం లేదు మల్గే గ్రామ శివారు లో నిర్మాణాలు సాగుతున్న గ్రామ కార్యదర్శి కానీ రెవెన్యూ సిబ్బంది కానీ సర్పంచ్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనితో గ్రామపంచాయతీకి వచ్చే నిధులు రావడం లేదు, దీనికంతటికి మతలాబు ఏమిటంటే అధికారులకు ఆ కంపెనీ యాజమాన్యం ఇచ్చే అమ్మేమ్యాలను పుచ్చుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామ కార్యదర్శి మాత్రం ఏకంగా గత రెండు సంవత్సరాల నుండి కంపెనీ నడవడం లేదని దానికి తాళం వేసి ఉంటుందని చెప్పడం గమనహర్వం, మల్గి శివారు లో నిర్మిస్తున్న పక్కా భవనం నిర్మిస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ నుంచి కానీ రెవెన్యూ అధికారుల నుండి కానీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఈ కంపెనీ నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కొందరు గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి కంపెనీ ఏదైనా అనుమతులు తీసుకుందా అని రాతపూర్వకంగా అడిగినప్పటికీ వారికి గ్రామ కార్యదర్శి కానీ రెవెన్యూ అధికారులు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు, ఈ కంపెనీ నిర్మిస్తున్న యాజమాన్యం గుండాయిజం దాదాగిర్లతో ఇతరులను బెదిరిస్తూ కంపెనీ పరిసర ప్రాంతాలకు ఎవరిని రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ కంపెనీ యజమాన్యం గత 20 సంవత్సరాల నుండి రేకుల షెడ్డులో నడిపిస్తూ ప్రస్తుతం ఆ కంపెనీ పక్కా భవనం విస్తరించేందుకు లో మరో నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పిల్లలు వేసి పనులు చేపట్టిన గ్రామ పంచాయతీ నుంచి కానీ జిల్లా అధికారుల నుంచి కానీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే కిందిస్థాయి అధికారులకు లంచాలు ఇచ్చి నిర్మాణ పనులు చేపడుతున్నారని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు, కంపెనీ నిర్మిస్తున్న ఈ కంపెనీకి ఎలాంటి గ్రామపంచాయతీ తీర్మానము చేయనప్పటికీ ఆ గ్రామ కార్యదర్శి గుర్తుచప్పుడు కాకుండా ఎన్వోసీ ఇచ్చినట్లు తెలిసింది. గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా ఎన్ఓసి ఇవ్వడం పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు అడగగా కంపెనీ దానిని పరిశీలించేందుకు వెళ్లేందుకు తమకు సమయం దొరకడం లేదని చెప్పడం మరో విశేషం. ఈ కంపెనీ పరిసర గ్రామాలకు కాలుష్యం కారకంగా ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు, ఈ కంపెనీ నిర్మాణ పనులు చేపట్టకుండా నిలుపుదల చేయాలని గ్రామానికి చెందిన చాలామంది గత ఐదు ఆరు సంవత్సరాల నుండి అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన వారి నుండి ఎలాంటి స్పందన లేదని వాపోతున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని కంపెనీని మూసివేయాలని కోరుతున్నారు,

పటాన్ చెరు మార్కెట్ కమిటీ కొత్త చైర్మన్‌గా ఏపూరి శివానందం

జిల్లా మంత్రులకు,కాటా శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు తెలిపిన శివానందం

పటాన్ చెరు,నేటిధాత్రి:పటాన్ చెరు మండలం నందిగామకు చెందిన కాంగ్రెస్ పార్టీ నిర్ణయంతో ఏపూరి శివానందం పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త చైర్మన్‌గా నియమించబడ్డారు. ఈ సందర్భంగా శివానంద్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్,కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక నేతల పూర్తి మద్దతుతో శివానందం మార్కెట్‌లోని సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు,వ్యాపారుల అవసరాలను దృష్టిలో ఉంచి సమర్థవంతంగా పని చేస్తారని తెలిపారు.పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నూతన చైర్మన్ కు వివిధ సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.స్థానికులు ఈ నియామకంతో పటాన్ చెరు మార్కెట్ మరింత సక్రమంగా నిర్వహించబడుతుందని ఆశిస్తున్నారు.

ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్

యాదాద్రి,నేటిధాత్రి: వడాయిగూడెం గ్రామ పరిధిలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ శ్రీమతి నీల శిరీష ఓంప్రకాశ్ గౌడ్ గారు బుధవారం ఉదయం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.లి ఉపాధి హామీ కింద చేపట్టిన కందకాలు,చెరువు పూడికతీత పనులు నాణ్యతతో ఉండాలని అధికారులను,ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.లిఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీల కోసం పని ప్రదేశంలో కచ్చితంగా నీడ సౌకర్యం (టెంట్) మరియు మంచినీటి వసతి కల్పించాలని సూచించారు. పనికి సంబంధించిన వేతనాలు ఏ వారం ఆ వారం వారి ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని అధికారులకు విన్నవించారు.లి పని చేసే చోట ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అందుబాటులో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉంచాలని కోరారు.లి గ్రామ అభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకం. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే మా లక్ష్యం. కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాము.లిఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుక్కల శంకర్ యాదవ్ పంచాయితీ కార్యదర్శి కేతావత్ ఆమని వార్డు సభ్యులు బబ్బూరి సబిత,పబ్బాల ఉమా,చుక్కల దుర్గయ్య యాదవ్, కోట దీప, కోట సుధావాణి, బబ్బూరి భరత్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరు శంకర్ గౌడ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.లి

జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి

ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకం...రెండు దశల్లో జనగణన....కలెక్టర్ గరిమ అగ్రవాల్.....జనగణన 2027పై చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం.....

సిరిసిల్ల టౌన్,నేటిధాత్రి:సిరిసిల్ల జిల్లాలో జనగణన – 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై సెన్సెస్ ఫర్ వెల్ఫేర్ పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జీ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్

అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగాఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు.రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు.డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు.శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఉద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజీ సమస్య తీర్చరా....

కాలుతున్న మోటర్లులిదిగులు చెందుతున్న రైతన్న

జహీరాబాద్,నేటిధాత్రి:జహీరాబాద్ మార్చి 11 జహీరాబాద్ నియోజకవర్గం లో ఓల్డ్ పేజీ సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.జహీరాబాద్ నియోజకవర్గం లోని న్యాల్కల్ జహీరాబాద్ కోహిర్ మొగుడంపల్లి జరా సంఘం మండలాలలో బోరు మోటర్లు నీటిని తక్కువగా బయటకి వేస్తున్నాయి. ఈ లోగోల్టేజ్లో బోరు మోటర్లు కాలిపోతున్నాయి. కాలిపోయిన బోరు మోటార్లను రిపేరు చేయడానికి కనీసం నాలుగైదు రోజుల సమయం పడుతుంది. పంటలకు నీరు అందకపోవడంతో అవి ఎండలకు ఎండుతున్నాయి. పంటలు ఎండిపోవడంతో రైతులు గుండెలు గుభేలుమంటున్నాయి. రైతు పెట్టుబడి కోసం అప్పులు తెచ్చి చెరుకు పంటను నాటినప్పటికీ సకాలంలో నీరు అందించకపోవడంతో పంటలు ఏపుదల ఆగిపోతుంది. వివిధ మండలాల్లో గల సబ్ స్టేషన్లకు 11 కిలోవాట్ల విద్యుత్తు సరఫరా కావలసి ఉండగా కేవలం 9 మెగావాట్ల విద్యుత్తు సరఫరా కావడంతో ఇన్కమింగ్ బాధలు జరుగుతున్నాయి. సబ్ స్టేషన్ నుండి అవుట్ గోయింగ్ విద్యుత్తు బోరు మోటర్ వరకు వచ్చేసరికి 420

వాట్స్ ఉండవలసి ఉండగా కేవలం 200 నుండి 230 వరకు ఓల్టేజ్ రావడంతో బోరు మోటర్ వేడెక్కి కాలిపోతున్నాయి. వ్యవసాయ బోరు మోటర్ రే కాకుండా గ్రామంలోని త్రాగునీటి బోర్లు కూడా మధ్యాహ్నము ఉదయము స్టార్ట్ కావడం లేదు. రాత్రి వేళలో మాత్రమే సింగిల్ ఫేస్ మోటర్లు పనిచేస్తున్నాయి తప్ప పగటిపూట పనిచేయకపోవడంతో నీటి సమస్య కూడా తీవ్రతరం అవుతుంది. సింగిల్ ఫేస్ సంబంధించి 220 వాట్స్ రావాల్సి ఉండగా కేవలం 140 నుండి 160 వోల్టేజ్ మాత్రమే వస్తుండడంతో సింగిల్ ఫేస్ మోటర్లు ఇండ్లలో ఫ్యాన్లు సక్రమంగా చేయడం లేదు గత ప్రభుత్వం ఛత్తీస్గడ్ నుండి విద్యుత్తు కొనుగోలు చేసి రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చేవారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని చెప్తున్నారు తప్ప ఛత్తీస్గడ్ నుండి కొనుగోలు చేసే విద్యుత్తును నిలుపుదల చేసి సోలార్ విద్యుత్ పైనే ఆధారపడడంతో సోలార్ విద్యుత్తు సక్రమంగా సరఫరా కాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ విషయం గురించి రైతులు విద్యుత్ అధికారులను నిలదీస్తే వారు తమ చేతిలో ఏమీ లేదని తాము ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నామని పైనుండే విద్యుత్తు లో వోల్టేజ్ వస్తుందని దీనికి తాము బాధ్యులంకామని మీరు ఏమి చెప్తే దానికి మేము సిద్ధంగా ఉన్నామని అధికారులు రైతుల వద్దా వాపోతున్నారు, ఏది ఏమైనా పనికి రైతులకు సకాలంలో నాణ్యవంతమైన విద్యుత్తును అందించాలని రైతులు కోరుతున్నారు. ఎక్కువగా జరా సంఘం నాల్గల్ జహీరాబాద్ కోహిర్ ప్రాంతాలలో చెరుకు పంటను అధికంగా నాటడంతో జి సమస్య రావడంతో రైతులు ఏమి చేయలేకపోతున్నారు. కోహిర్ మండలంలో చెరుకు పంటతో పాటు అరటి అల్లము పంటలను ఎక్కువగా వేస్తుంటారు. గంటలకు సరియైన విద్యుత్తు రాకపోవడంతో బోర్లు సక్రమంగా నడకపోవడంతో పంటలు ఎండి రైతులకు గ

చిట్యాల ఉన్నత పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం.

చిట్యాల,నేటిదాత్రి:చిట్యాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం జరిగింది.విద్యార్థులు పరీక్షల భయాన్ని విడనాడాలని పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యార్థులకుఏం ఈ వో రఘుపతి సూచించారు. విద్యార్థులు తమ భయాలను, అనుమానాలను, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. విద్యార్థులు పాఠశాలతో తమకు గల అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, బొమ్మ రాజమౌళి, రామ్ నారాయణ, శ్రీనివాస్, సాంబమూర్తి, శంకర్, సదయ్య, ఉస్మాన్ అలీ, సరళ దేవి, నీలిమరెడ్డి, కల్పనా, విజయలక్ష్మి, సుజాత, కాజీపేట రవీందర్, బుజ్జమ్మ, భాస్కర్, వందన తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

లబ్దిదారునికి సిఎం రిలీఫ్ చెక్కును అందజేసిన మీర్ జాహిరుద్దీన్ మూర్తుజ

జహీరాబాద్,నేటిధాత్రి:జహీరాబాద్. నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అని, అనారోగ్యానికి గురై తమ సొంత ఖర్చులతో వైద్యం చేసుకొని ఆసుపత్రిలో చెల్లించిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తే అర్హులైన వారికి ప్రభుత్వం బిల్లులను పరిశీలించి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను అందజేస్తుందని హాద్నూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీర్ జాహిరుద్దీన్ మూర్తుజ అన్నారు. న్యాల్కల్ మండలంలోని హాద్నూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ ముజీబ్ కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురై వైద్యం కొసం చేసుకున్న ఖర్చును తమకు ఇవ్వాలని వారు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవడంతో ఎంపీ సురేష్ షెట్కార్ ద్వారా వారికి చెక్కు మంజూరు అయింది. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు మీర్ జాహిరుద్దీన్ లబ్దిదారుడు మొహమ్మద్ ముజీబ్ కు నాయకులతో కలిసి అందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మీర్ సమియోద్దిన్ షకీల్, గ్రామ ప్రధాన కార్యదర్శి గుండా రెడ్డి, మాజి సర్పంచ్ స్వామిదాస్, సుధాకర్ మాజి మెంబర్, బండి రాజ్ కుమార్, నజ్జు, సుధాకర్ వార్డు మెంబర్, సంగారెడ్డి, మల్లన్న పటేల్, అంజన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు

ఎస్టిపిపి లో పర్యటించిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్

జైపూర్,నేటిధాత్రి:జైపూర్ ఎస్టిపిపిలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)బిశ్వ భూషణ్ పృష్టి బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా జిఎం ఎస్టిపిపి ఎం.నరసింహారావు,జీఎం (పీసీఎస్) అండ్ (ఓ అండ్ ఎం) ఎం.మదన్మోహన్ పూల మొక్కతో స్వాగతం పలికారు.సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న వివిధ కాంట్రాక్టు ఏజెన్సీలను పిలిచి వారి రికార్డులను డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ తనిఖీలు చేశారు.ప్రతి ఒక్క ఏజెన్సీ తమ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెలా ఏడవ తేదీ లోపల జీతాలు అందజేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ కూడా అందజేయాలని తెలియజేశారు.అంతేకాకుండా నూతన కార్మిక చట్టాల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం ప్లాంట్ కి మొదటిసారి వచ్చిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ని జిఎంలు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎండి.యూసఫ్, డీజిఎం (సి&ఐ)శివప్రసాద్, డీజిఎం(పర్సనల్)కిరణ్ బాబు ఇతర అధికారులు వివిధ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు 30% రిజర్వేషన్ కేటాయింపు

వరంగల్,నేటిధాత్రి:వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ సర్వత్రిక సభ సమావేశం బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు అసోసియేషన్ హాల్ (అంబేద్కర్ హాల్)లో అధ్యక్షుడు వలుస సుధీర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మహిళా న్యాయవాదులకు 30 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కార్యవర్గ కమిటీ తీసుకున్న నిర్ణయాలను సర్వత్రిక సభ ముందుకు తీసుకువచ్చారు. సభ్యుల చర్చల అనంతరం సర్వతిక సభ అత్యధిక ఆమోదంతో పలు తీర్మానాలను ఆమోదించింది.దీనిలో భాగంగా మహిళలకు అదనంగా ఉపాధ్యక్షురాలు II పోస్టును సృష్టించి రిజర్వు చేయడం జరిగింది. అంతేకాకుండా ఇప్పటివరకు సాధారణ పోస్టుగా ఉన్న ట్రెజరర్ పదవిని మహిళా న్యాయవాదికి రిజర్వు చేయాలని నిర్ణయించారు. అలాగే సాధారణ కార్యవర్గ సభ్యుల నాలుగు పోస్టులను మూడు పోస్టులకు తగ్గించారు. అదనంగా ఉపాధ్యక్షురాలు II పోస్టు సృష్టించినప్పటికీ మొత్తం కార్యవర్గంలోని పోస్టుల సంఖ్య 16 కి మించకుండా నిర్ణయించారు.ఇప్పటికే ఉన్న కార్యవర్గ సభ్యులలో మూడు మహిళా న్యాయవాదుల పోస్టులు ఉన్నాయి, వాటిలో ఒకటి 10 సంవత్సరాల అనుభవం కలిగిన సీనియర్ మహిళా కార్యవర్గ సభ్యురాలి పోస్టు కాగా, మరొకటి కనీసం రెండు సంవత్సరాల స్టాండింగ్ కలిగిన మహిళా కార్యవర్గ సభ్యురాలి పోస్టు, మరియు మహిళా సంయుక్త కార్యదర్శి పోస్టును యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించారు. ఈ విధంగా మొత్తం 16 పోస్టులలో 5 పోస్టులను మహిళా న్యాయవాదులకు కేటాయిస్తూ 30 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సర్వతిక సభ తీర్మానించింది.ఈ సమావేశంలో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.రమాకాంత్, ఉపాధ్యక్షులు ఎం. జయపాల్, సంయుక్త కార్యదర్శులు ఏం.శ్రీధర్ గౌడ్, రేవూరి శశిరేఖ, క్రీడా సంయుక్త కార్యదర్శి ఎస్. శివప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులు ఇజ్జగిరి సురేష్, కె.నిర్మల జ్యోతి, ఏం.రాజు, మడిపెల్లి మహేందర్, తోట అరుణ తదితర కార్యవర్గ సభ్యులు మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నూతన సర్పంచ్ లకు సవాళ్లు.....

డ్రైవ్,నేటిధాత్రి: హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో జిల్లాలోని కొత్తగా ఎన్నికైన సర్పంచులు నిధులు కొరత పెండింగ్ బిల్లులు చెల్లింపులు పరిపాలనప రమైన సవాళ్లు గ్రామ విద్యుత్తు సదుపాయం, పారిశుద్ధం, నీటి సమస్య పరిష్కారం వంటి ప్రధాన సవాలను ఎదుర్కొంటున్నారు రెండేళ్ల కాంగ్రెస్ పాలలో ప్రత్యేక అధికారుల పాలన తర్వాత వచ్చిన ఈ పాలక వర్గాలకు నిధుల సమీకరణ పంచాయతీలో నెలకొన్న సమస్యల నూతన సర్పంచులకు సవాళ్లు విసురుతున్నాయి గ్రామ అభివృద్ధి దేంగా ఎన్నికైన ఆ ప్రజాప్రతినిధులు సమస్యలు దర్శనమిస్తున్నాయి ఇటు కేంద్రం నుంచి అటు రాష్ట్రం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో అయోమయ పరిస్థితిలో నెలకొన్నది ఇప్పటికే అనేక వీధుల్లో వెలుగని వీధిలైట్లు వెక్కిరిస్తు న్నాయి. వీధిలైట్లును రిపేర్ చేయాలని ముందుకు రావా లంటే ఆర్థిక సమస్య ఉంటుం ది. రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలన తర్వాత వచ్చిన ఈ పాలకవర్గాలకు నిధుల సమీకరణ అతిపెద్ద సవాలు.పల్లెల్లో అనేక సమస్యలుశాయంపేట మండలంలోని అనేక గ్రామాల్లో సమస్యల వలయంలో కొట్టుమిట్టా డుతున్నాయి పల్లెల్లో నెలకొన్న సమస్యలు కొత్త పాలకవర్గం స్వాగతం పలుకుతున్నాయి రెండేళ్లుగా ప్రత్యేక అధికారి పాలల్లో ఉన్న గ్రామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి వచ్చే నిధుల కోసం ఎదురుచూ స్తున్నారు దీంతో పంచాయ తీల్లో సమస్యలు పరిష్కరిం చకపోవడం వల్ల కొత్త సర్పం చులు వాటిని ఎలా పరిష్కరిం చాలని సర్వత్ర ప్రజల్లో చర్చ సాగుతుంది. మురికి కాలువలు శుభ్రం చేయిస్తున్న సర్పంచ్‌చింతల ఉమా– రవిపాల్ఇటీవల గెలుపొందిన సర్పం చులకు మండల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు సవా లుగా మారాయి. మురికి కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల దోమల వ్యాప్తి చెంది గ్రామ ప్రజలు ఇబ్బంది పడడం వల్ల ప్రజల ఆరోగ్యం పరిశుభ్రత కోసం గెలుపొందిన సర్పంచ్ చొరవ తీసుకొని పేరుకుపోయిన చెత్తాచెదారం మట్టిని తొల గింపచేస్తున్నారు మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డు మురికి కాలువలు శుభ్రం చేయించి గ్రామ వీధుల్లో మురికి నీరు నిల్వ, ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం మట్టిని కార్మికు లతో శుభ్రం చేయించారు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో వీధి దీపాలు, తాగు నీటి సరఫరా మురికి నీరు కాలువలు శుభ్రం చేయించడం ప్రజల ఇబ్బంది కాకుండా చూడడం గ్రామపం చాయతీ పాలకుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్ర మంలో చింతల ఉమా రవి పాల్, గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

గుంటలలో నీరు చేరి అవస్థల పాలవుతున్నాం

గతంలో పాలకులు అధికారులు పట్టించుకోలేదు.... సమస్యను పట్టించుకోవాలని ప్రజల వేడుకోలు

పరకాల,నేటిధాత్రి:
పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల గల ప్రాంతాలు నీరు చేరి చెత్తాచెదారంతో నిండిపోవడంతో స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న వెలమవాడ ప్రాంతంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చెత్త కుప్పలతో నిండిపోవడంతో తీవ్ర అసౌకర్య పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు చెబుతున్నారు. రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో చెత్త,గుంతలల్లో నీరు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తోంది. ఈ పరిస్థితుల వల్ల అక్కడ నివసించే ప్రజలు రోజూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోవడంతో పందులు,కుక్కలు తిరుగుతుండటం సాధారణమైందని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా పాములు కూడా సంచరిస్తుండటంతో కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లడానికే భయపడుతున్నారని వారు తెలిపారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పదేపదే కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం కావడంతో ప్రత్యేకంగా శుభ్రతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. చెత్తను తరచుగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను వెంటనే తొలగించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో చెత్త పేరుకుపోకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు.

ఏప్రిల్ లో జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్

భూపాలపల్లి,నేటిధాత్రి: కార్మిక సమస్యల పరిష్కారం కోసం సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలి ఏప్రిల్‌లో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయండి: కొరిమి రాజ్‌కుమార్, జనరల్ సెక్రటరీ కొమురయ్య భవన్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో తిరిగి సాధించుకున్న మెడికల్ బోర్డు నిర్వహణను గత సంవత్సరం ఏసీబీ కేసు నమోదైందని సాకుగా చూపుతూ నిలిపివేయడం తీవ్రంగా ఖండనీయమని ఆయన పేర్కొన్నారు. సుమారు పది నెలలుగా అనారోగ్య కారణాలతో డ్యూటీలు చేయలేక మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను పిలవకపోవడం, పైగా వారిపై నిబంధనల పేరుతో చర్యలు తీసుకోవడం దుర్మార్గ చర్య అని అన్నారు. గుర్తింపు సంఘంగా ఈ సమస్యను ప్రభుత్వం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని తెలిపారు. ప్రస్తుతం మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లు ట్రైనింగ్‌కు సిద్ధంగా ఉన్నవారు సింగరేణి వ్యాప్తంగా సుమారు 300 మంది ఉన్నారని, వారి కుటుంబాలను ఆర్థికంగా మరియు మానసికంగా యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన తెలిపారు. ఎఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న ఒప్పందాలను అమలు చేయకపోవడం, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం, కమిటీల పేరుతో కాలయాపన చేయడం జరుగుతోందని విమర్శించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త గనులు ప్రారంభం కాకపోవడం, పాత గనులు మూతపడటం, అలాగే ప్రభుత్వం నుండి రావాల్సిన ₹50 వేల కోట్ల బకాయిలు రాకపోవడం వల్ల సింగరేణి ఆర్థిక పరిస్థితి దిగజారుతోందని పేర్కొన్నారు. ప్రారంభించాల్సిన బొగ్గు గనులను ప్రారంభించకుండా కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉందని సాకుతో యాజమాన్యం చేతులెత్తేయడం సమంజసం కాదని రాజ్‌కుమార్ అన్నారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా జే ఎం ఈ టి ఎస్ గా పనిచేస్తున్న వారికి ఓవర్‌మెన్ ప్రమోషన్లు కల్పించాలని, ఎస్ ఎన్ పిసి పిఓఏ ఎలక్ట్రిషియన్, ఫిట్టర్స్ తదితర విభాగాలలో ఖాళీలను అంతర్గత ఉద్యోగులతోనే భర్తీ చేయాలని, అన్ని క్యాడర్ స్కీములను సవరించాలని డిమాండ్ చేశారు. సాధారణ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు ₹25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు మరియు హైపవర్ కమిటీ నిర్ణయించిన జీతాలు అమలు చేయాలని కోరారు. సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా జరిగిన కుంభకోణాలు, అవినీతి టెండర్లు, ఉత్పత్తి అవకతవకలపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్లానింగ్ లోపాల వల్ల జరిగిన కోట్లాది రూపాయల నష్టంపై మరియు నైనీ బ్లాక్ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 17న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో ధర్నాలు, నిరసనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే మార్చి 18న శ్రీరాంపూర్ ఏరియా నుండి ప్రారంభమయ్యే "సేవ్ సింగరేణి జాతా" ద్వారా అన్ని ఏరియాలలో కార్మికులను చైతన్యపరుస్తూ మార్చి 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే జాతా ముగింపు సభను జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా ఏప్రిల్ నెలలో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి. సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టిపిపి మహిళలు

జైపూర్,నేటిధాత్రి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బుధవారం సెంట్రల్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం. ఆశాకిరణ్ –నరసింహారావు హాజరయ్యారు, ఎం. విజయలక్ష్మి మదన్మోహన్ సభాధ్యక్షురాలుగా వ్యవహరించారు. మహిళా దినోత్సవ ర్యాలీ ని ఎస్టిపిపి లోని ఆడిటోరియం నుంచి టౌన్షిప్ వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విచ్చేసిన ఆశాకిరణ్ నరసింహారావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం మహిళా దినోత్సవం మార్చి 8 ఆదివారం న వచ్చినప్పటికీ,మనందరి సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని ఈరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే మన టౌన్షిప్ లోని మహిళా ఉద్యోగులను గృహిణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని,వివిధ ఆటల కార్యక్రమాలు,సాంస్కృతి కార్యక్రమాల్లో తమ ప్రతిభను చూపారన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు ఒకే వేదికపై కలుసుకోవడం చాలా ఆనందకరమైన విషయమని అన్నారు. ఫారెస్ట్ విభాగంలో, సివిల్ వర్క్స్ లో పనిచేస్తున్న మహిళలకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరు వర్షంలోనూ, ఎండలోను కఠిన పరిస్థితులలో పనిచేస్తూ పచ్చదనాన్ని కాపాడడం,అలాగే మన ప్లాంట్,టౌన్షిప్ పరిసరాలను మరింత అందంగా మార్చడంలో వీరి కృషి అభినందనీయమన్నారు. అలాగే సిఐఎస్ఎఫ్ లో పని చేస్తున్న మహిళా మణులను అభినందించారు. దేశానికి,ముఖ్య సంస్థలకు భద్రత కల్పించడం చాలా బాధ్యత తో కూడిన పని అని వీరి ధైర్యం,క్రమశిక్షణ, అంకితభావం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అలాగే డీటిపి కోర్సులు నేర్చుకుంటున్న మహిళా విద్యార్థుల కు కూడా అభినందనలు తెలియజేస్తూ, నైపుణ్యాభివృద్ధి ద్వారా వీరు తమ భవిష్యత్తుకి కొత్త అవకాశాలను సృష్టించుకుంటున్నారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు. అలాగే టౌన్షిప్ లోని గృహిణులను కూడా ప్రత్యేకించి అభినందించాలని అన్నారు. కుటుంబాన్ని చూసుకోవడమే కాకుండా పిల్లల భవిష్యత్తును నిర్మించడం పెద్దలను చూసుకోవడం వంటి బాధ్యతలను ఎంతో ప్రేమతో నిర్వర్తిస్తున్నారన్నారు. గృహిణులు కుటుంబాలకి బలమైన మూల స్తంభాల అని అన్నారు. మహిళా సాధికారత కోసం మనం మూడు ముఖ్యమైన విషయాలను పాటించాలన్నారు. విద్య,నైపుణ్యాభివృద్ధి,ఆత్మవిశ్వాసం మహిళలు ఒకరికొకరు తోడ్పడితే సమాజం మరింత బలంగా మారుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు అలాగే సాంస్కృతి కార్యక్రమాలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండలం తహసిల్దార్ వనజా రెడ్డి,వనమాల వెంకటేశ్వర్లు,లత పరశయ్య, రాజేశ్వరి శ్రీనివాస్ ,డీజీఎం పర్సనల్ డి. కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ ఇతర మహిళా ఉద్యోగినులు,మహిళా సిబ్బంది టౌన్షిప్ మహిళలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరిసరాల శుభ్రం

కేసముద్రం,నేటిధాత్రి: కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రమేష్ బాబు ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తండాలో పరిసరాలను పరిశుభ్రం చేసి, ప్రజలను చైతన్యం చేసే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ర్యాలీ తీసారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ్య నాయక్, గ్రామ వార్డు సభ్యులు పెదగోని వెంకటేశ్వర్లు, నల్ల మాస సందీప్,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్పీ ని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

భూపాలపల్లి,నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సంకీర్త్ ని మర్యాద పూర్వకంగా కలిసి " జాతీయ చిహ్నాన్ని " అందించడం జరిగింది.. అనంతరం మాదాకా ధ్రవ్యలకు యువత బానిస కాకుండా ఒక ప్రణాళిక బద్ధంగా రానున్న రోజుల్లో ప్రత్యేకంగా నిర్ములించే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేసి యువత మత్తుకు బానిస కావద్దు అని చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బుర్ర శివరామ్ గౌడ్,రంజిత్ గౌడ్ , అఫ్రోజ్,అలీమ్,రాజేష్, తిరుపతి మరియు చక్రి తదితరులు పాల్గొన్నారు..

గుట్ట మైనారిటీలకు రంజాన్ తోఫా

9బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో

యాదగిరిగుట్ట నేటిదాత్రి: మైనారిటీలకు రంజాన్ తోఫా అందించిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య గారు, బిర్లా ఫౌండేషన్ చైర్మన్ బిర్లా అనిత వారి ఆదేశాల మేరకు ఈరోజు యాదగిరిగుట్ట 5 వార్డులో ప్రతి మైనార్టీ కుటుంబానికి అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ టౌన్ అధ్యక్షులు మహమ్మద్ సలాం యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ గుండు నరసింహ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకింది రాజునేత, 5 వార్డు మైనార్టీ అధ్యక్షులు రాణ ఇమ్రాన్, సీనియర్ నాయకులు ంఎ జమాల్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిలి

చిట్టీల పేరుతో 5.4కోట్ల మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

సీఐ, ఎస్సైను అభినం దించిన ఎసిపి సతీష్ బాబు

శాయంపేట,నేటిధాత్రి: హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో పెరు మండ్ల కిషోర్ చిట్టీల పేరుతో 5.4 కోట్ల మోసం చేసిన వ్యక్తి అరెస్ట్ చేశారు ఏసిపి సతీష్ బాబు మాట్లాడుతూ సిఐ, ఎస్ఐ ప్రత్యేకంగా అభినందిం చారు. 19 గురువారం 2026 కిషోర్ చిట్టి పై శాయంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమో దయింది. సిఐఎస్ఐ విచారణ భాగంగా 117 మంది చిట్టి చీటింగ్ జరిగిందని విచార ణలో తేలింది చిట్టిలో ఒక కోటి 49 లక్షల 22 వేల చీటింగ్ జరిగిందని నిర్ధారించారు. 7 శనివారం 2026 పెరుమండ్ల కిషోర్ చిట్టి పై మరో కేసు నమోదు పోలీస్ స్టేషన్ లో కేసు నమోద యింది. 59 మంది అప్పుగా ఇచ్చిన నగదు 3 కోట్ల యాభై ఐదు లక్షల67500 బయట పడింది బిజినెస్ వచ్చిన డబ్బులతో ఆస్తుల మీద, బ్యాంకుల లావాదేవీలు, బంగారం, బండి కొనడం వంటి వాటిని సీజ్ చేయడం జరిగింది. ఆస్తుల వివరాలు నాలుగు లక్షల అరవై మూడు వేలు, అగ్రికల్చర్ 280000 , నగదు 25 లక్షల 39వేల రూపాయలను స్వాధీనం, బంగారం ద్వారా 26 లక్షల 70000 రూపాయలను, వెండి ఆభరణాలు రెండు లక్షల విలువ కలిగిన వాటిని, కారును స్వాధీనం పరుచు కున్నారు. బంగారంతోని విదేశాలకు వెళ్లడం జరుగు తుందని సిబ్బంది పాస్ పోర్ట్ ,సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. కిషోర్ చిట్టి పై పోలీస్ సిబ్బంది 8 కోట్ల 12 లక్షల 9000 డబ్బులను రికవరీ చేశారు. అధిక వడ్డీలకు ప్రజలు మోసపోవద్దు ఎసిపి సతీష్ బాబు సూచనలు మేరకు చిట్టీలు నడిపే లోకల్ చిట్టి లకు ఆర్బిఐ అర్హతలు ఉన్న వాటికి చిట్టీలను కట్టుకోవాలి. ఆర్బిఐ అర్హతలు లేని చిట్టీలు కట్టిన ట్లయితే మోసాలు జరుగు తాయి ఎటువంటి అనుమతు లు లేని చిట్టీలు వేయకూ డదు, సొంత ఆస్తులు సమకూర్చడం ద్వారా వ్యక్తి మోసం చేయడం జరుగుతుం ది ఎటువంటి పరిస్థితుల్లో నైనా అధిక వడ్డీలకు ప్రజలు మోసపోవద్దు అని ఏసిపి హెచ్చరించారు. చిట్టిల డబ్బులు రికవరీ చేసినందుకు ఏసిపి అభినందించారు ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ రావు ఎస్సై పరమేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంజన్న ఆశీర్వాదయాత్ర చెపట్టనున్న బండి

నేటిధాత్రి,కరీంనగర్ :
మహాశక్తి ఆలయం నుండి 14-03-26 శనివారం రోజున ఉంది కావున ఈరోజు మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఎర్రం మహేష్ రావడం జరిగింది కార్యక్రమానికి కథలాపూర్ మండలం నుండి 300 మంది కార్యకర్తలు వెళ్లాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రి సత్యం,పిడుగు ఆనంద్ రెడ్డి,నరెడ్ల రవి,కథలాపూర్ మహేష్,వోడ్డెటి సునీల్, కాసోజీ ప్రతాప్,బొమ్మ మధు,కంటే రాజం, ప్రవీణ్,ప్రసాద్,కమలాకర్,జలెందర్ రెడ్డి,నరేందర్,సురేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

వీణవంక ,నేటిధాత్రి: వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ నుండి రెడ్డిపల్లికి వెళ్లే రోడ్డు మార్గం మధ్యలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ ,పాలకవర్గం వెంకన్న ,రమేష్, రవీందర్, స్వప్న నవ్య, రమ, వినోద, వేసవిలో దాహం తీర్చడానికి ప్రజలకు బాటసారిలకు త్రాగునీరు ఎంతో ఉపయోగపడతాయి అని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్ల మమత తిరుపతి రెడ్డి,నాయకులు లకోట వెంకన్న, సదాశివరెడ్డి, రమేష్, సంపత్, శ్రీనివాస్, కుమా,ర్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సక్కపల్లి లో దారుణం

చేతికివచ్చిన పంటను నేలపాలు చేసిన దుండగులు...2 లక్షల రూపాయల వరకు పంట నష్టం

నడికూడ,నేటిధాత్రి:రేయి అనగా పగలనక ఆరుకాలం కష్టం చేసి చెమటోడ్చి పండించిన పంటను చేతికొచ్చిన మొక్కజొన్న,బబ్బెర పంటలను ధ్వంసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన ఓదెల కొమురయ్య అదే గ్రామానికి చెందిన సూర రామ్మోహన్ రావు కు సంబంధించిన సర్వే నంబర్ 661 రాయపర్తి శివారు నందుగల భూమిని

1992లో కొనుగోలు చేశారు. ఈ భూమిలో రైతు కొమురయ్య తనకున్న 5 ఎకరాల కాస్తు భూమిలో రెండు ఎకరాలు వరి, మూడు ఎకరాలలో మొక్క జొన్న,బబ్బెర పంటలను పండించగా చేతికొచ్చిన పంటలను కాజీపేట దర్గాకు చెందిన గాజుల రమేష్, రేగొండ మండలం చిన్నకోడెపాక గ్రామానికి చెందిన మామిడి రమేష్ లు సోమవారం అర్ధరాత్రి పంటను ట్రాక్టర్ (రోటివేటర్) సహకారంతో నేలమట్టం చేశారని,రైతు పడుకునే మంచం,ప్లాస్టిక్ పైపులను, యూరియా,డిఏపి బస్తాలు, పరదాలు అన్ని కాల్చి బూడిద చేశారని,తెలిపారు. మరునాడు ఉదయం పంట రూపం

చూసిన రైతు కొమురయ్య లబోదిబోమంటూ కన్నీటి పర్యంతం అయ్యి వెంటనే పరకాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాధితుడు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించి రోధిస్తు నా భూమిని వారి పేరిట దొంగ పత్రాలు సృష్టించి,కొందరు రాజకీయ నాయకుల అండదండలతో పట్టా చేసుకొని తనకు అన్యాయం చేశారని తెలిపారు.గతంలో కూడ మమ్మల్ని బెదిరింపులకు గురిచేశారు. చేతి కొచ్చిన పంటను అక్రమంగా నేలపాలు చేశారు,ఇంకా 15 రోజులైతే కోతకు వచ్చిన మొక్కజొన్న పంటను నేల మట్టం చేశారు.సుమారు రెండు లక్షల రూపాయల వరకు పంట నష్టం జరిగిందని. కుటుంబ సభ్యులు మాకు న్యాయం చేయాలని పత్రికా ముఖంగా వేడుకున్నారు.

2027 జనగణన నిర్వహణపై అధికారులకు శిక్షణ

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి నేటిధాత్రి :రాబోయే 2027 జనగణన నిర్వహణకు సంబంధించి అధికారులు సమర్థంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, విద్యాశాఖల అధికారులతో గణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు సేకరిస్తారని స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు. ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతాయన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్‌తో పాటు 15 రోజుల స్వీయ నమోదు అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండోదశలో జనాభా గణన ఉంటుందని, ఎన్యూమ రేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు. ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు, జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్ అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా లేకుండా సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ అక్యురసీతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ జవహర్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు,మాస్టర్ ట్రైనర్లు, హోబాలాల్, సరళ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాల లక్ష్మీనరసింహుడి ఆదాయం 21. 22 లక్షలు

13 హుండీల ఆదాయం 13.39 లక్షలు, వివిధ టికెట్లకు రూ. 7 లక్షల 82 వేల ఆదాయం....సీసీ కెమెరాలు పర్యవేక్షణతో 13 హుండీల లెక్కింపు....శ్రీరామ నవమి పండుగ వరకు జాతర కొనసాగింపు..ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి

నర్సంపేట,గీసుకొండ,నేటిధాత్రి:కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆదాయం 21 లక్షల 22 వేల 410 రూపాయల ఆదాయం వచ్చింది.వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర హుండీల లెక్కింపు ఎండోమెంట్ జిల్లా శాఖ, దేవస్థానం ఈ.వో ప్రసాద్,కొమ్మాల జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి,దేవాలయ శాశ్వత ధర్మకర్త శ్రీనివాసచార్యులు, కమిటి సభ్యులు,అర్చకులు రామాచార్యులు ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు.జనవరి 3 వ తేదీ నుండి జాతర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మార్చి 11 వరకు హుండీలలో భక్తులు వేసిన కానుకలను లెక్కింపు చేశారు. దేవస్థానంలోని 13 హుండీలలో గల కానుకలను 18 బ్యాగులలో ప్యాక్ చేసిన అనంతరం దేవస్థానం పరిధిలోని కళ్యాణ మండపంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో కానుకలను లెక్కించగా శ్రీ రాజరాజేశ్వరి సేవాసమితి ఆధ్వర్యంలో 120 మంది మహిళా సేవకులు కుండీల లెక్కింపులో పాల్గొన్నారు.అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి

దర్శనానికి వచ్చిన అభక్తులు శ్రీఘ దర్శనం,ప్రత్యేక దర్శనం, కేశవకండనము, జాతరలో అష్టోత్తరము వివిధ టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం లెక్కింపు చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా జనవరి 3 నుండి మార్చి 11 వరకు దేవస్థానం హుండీలలో భక్తులు వేసిన కానుకలను లెక్కించామని అన్నారు.2 నెలల 8 రోజుల పాటు హుండీలల్లో వచ్చిన ఆదాయం రూ.13 లక్షల 39 వేల 701 రూపాయలను,అలాగే శ్రీఘ దర్శనం,ప్రత్యేక దర్శనం, కేశవకండనము, జాతరలో అష్టోత్తరము వివిధ టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం 7 లక్షల 82 వేల 700 రూపాయలు మొత్తం 21 లక్షల 22 వేల 410 రూపాయల ఆదాయం దేవస్థానం బ్యాంకు అకౌంట్లో జమ చేస్తున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీలో చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయానికి వివిధ రూపాల్లో వచ్చిన ఆదాయాన్ని బ్యాంకు ఖాతా లో జమ చేస్తామని అన్నారు. జాతర బ్రహ్మోత్సవాల నేతంలో చంద్రగ్రహణం ప్రభావంతో మొదటగా భక్తులు తక్కువగా ఉన్నప్పటికీ రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతున్నదని తెలిపారు. ఈ జాతర శ్రీరామనవమి వరకు కొనసాగనున్నట్లు దీనితో దేవస్థానానికి మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉన్నదని చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎండోమెంట్ శాఖ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్,ఉత్సవ కమిటి సభ్యులు అజ్మీర సమ్మయ్య, కందారి సంతోష్, హలావత్ వీరన్న, మంద రమేష్, బధావత్ రమేష్, ఊరుగొండ రాజు, లాడే రాజేశ్వర్ రావు, గోనెల మల్లేష్, మండల నరేష్,మార్తాల రాజు, దుకిరే వినయ్, మామూనూరి వనిత, నాగిరెడ్డి నాగన్న,కొమ్మాల సర్పంచ్ కన్నేబోయిన జమున ప్రవీణ్, దేవాలయ ప్రధాన అర్చకులు విష్ణు,జూనియర్ అసిస్టెంట్ కనకయ్య, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరకాల వైద్యుడికి అరుదైన గౌరవం

భారతీయ నంది అవార్డు అందుకున్న డాక్టర్ రోహిత్ సాదు

పరకాల,నేటిధాత్రి: పట్టణానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యుడు డా.సాదు రోహిత్‌కు అరుదైన గౌరవందక్కింది.హైదరాబాద్‌లోని స్ఫూర్తి సొసైటీ ఆధ్వర్యంలో ప్రదానం చేసే "భారతీయ నంది అవార్డు"ను ఆయన అందుకున్నారు.కరోనా సమయంలో ప్రజలకు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు.పరకాల పట్టణంతో పాటు శాయంపేట,రేగొండ, నడికూడ,మొగుళ్లపల్లి మండలాల్లో ప్రజలకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందిన డా.రోహిత్ సాదుకు ఈ అవార్డు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న ఆయనకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని పలువురు అభినందించారు.కరోనా సమయంలో విశేష సేవలు కరోనా మహమ్మారి సమయంలో అనేక మంది రోగులకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ వారి ఆరోగ్య పునరుద్ధరణకు డా.రోహిత్ సాదు కృషి చేశారు.ఈ సేవలను గుర్తించిన స్ఫూర్తి సొసైటీ ఆయనకు భారతీయ నంది అవార్డు ప్రదానం చేసింది.

రైతులకు శిక్షణ,అవగాహన కార్యక్రమం

నడికూడ,నేటిధాత్రి:మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రెండు రోజుల శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్త డా.ఆర్. విశ్వాతేజ రైతులకు పలు ముఖ్యమైన వ్యవసాయ అంశాలపై విలువైన సలహాలు,సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన నానో ఎరువుల వినియోగంపై వివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా నానో యూరియా,నానో డిఏపీ ఉపయోగం వల్ల ఎరువుల వినియోగం తగ్గి,పంటలకు అవసరమైన పోషకాలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు. నానో ఎరువులు వినియోగించడం వల్ల పంటల దిగుబడి పెరగడంతో పాటు నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని చెప్పారు.రైతులు సూచించిన దశలో,సరైన మోతాదులో నానో ఎరువులను ఉపయోగించాలని సూచించారు.సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత గురించి కూడా ఆయన వివరించారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోతుందని, దీనికి ప్రత్యామ్నాయంగా జీవ ఎరువులు,సేంద్రియ ఎరువులు,వర్మీ కంపోస్ట్ వంటి వాటిని ఉపయోగించడం వల్ల నేలలో జీవక్రియలు మెరుగుపడి పంటల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.సహజ సిద్ధ వ్యవసాయ విధానాలను పాటించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు పొందవచ్చని చెప్పారు.అలాగే సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను వివరించారు.రైతులు తమ భూమిలో ఉన్న పోషక స్థాయిలను తెలుసుకోవడానికి సాయిల్ హెల్త్ కార్డు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. దీనివల్ల అవసరమైన ఎరువులను మాత్రమే సరైన మోతాదులో ఉపయోగించడం సాధ్యమవుతుందని, ఫలితంగా పంట ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని చెప్పారు.వరి,మొక్కజొన్న పంటలలో వచ్చే ముఖ్యమైన చీడపీడల గురించి కూడా రైతులకు అవగాహన కల్పించారు. సమగ్ర చీడపీడల యాజమాన్యం (ఐపిఎం) విధానాలను పాటించడం ద్వారా చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు.పంటలను నిరంతరం పరిశీలిస్తూ ప్రారంభ దశలోనే చీడపీడలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇదే సందర్భంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలను కూడా పండించాలని సూచించారు.ముఖ్యంగా తక్కువ నీటితో సాగు చేయగల నువ్వుల పంటను రైతులు సాగు చేయడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జైసింగ్ రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు ముందుగానే యూరియాను బుక్ చేసుకునే విధానం గురించి వివరించారు.అదేవిధంగా వ్యవసాయ యంత్రీకరణ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహల్ రావు,ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్ వ్యవసాయ శాఖ సిబ్బంది ఏ ఈ ఓ లు జె. ప్రశాంత్,జె. ప్రదీప్,ఎం. రామకృష్ణ,గోపి, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

స్పోర్ట్స్ పాఠశాలలో ఎంపిక పోటీలు

నడికూడ,నేటిధాత్రి: హనుమకొండ జిల్లాలోని స్పోర్ట్స్ పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు,ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నడికూడ మండల విద్యార్థులకు ఎంపిక పోటీలు వుంటాయని మండల విద్యాశాఖ అధికారి కే.హనుమంతరావు తెలిపారు.ఈ ప్రవేశాలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించి ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు.దరఖాస్తు చేసిన విద్యార్థులకు మార్చి 13 నుండి 17 వరకు మండల స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించబడతాయి, అనంతరం మార్చి 28 నుండి ఏప్రిల్ ఒకటి వరకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించి స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తారని మండల విద్యాశాఖ అధికారి ప్రకటనలో తెలిపారు.

గణపురం ఎస్ఐగా బి అశోక్

గణపురం,నేటిధాత్రి: గణపురం మండలం కేంద్రానికి సబ్ ఇన్స్పెక్టర్గా బి అశోక్ నియమితులయ్యారు ప్రస్తుతం మొగుళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు గణపురానికి బదిలీ చేస్తూ రామగుండం సిఐ (ఐజి ఇంచార్జ్) మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు పరిపాలన కారణాలతో జరిగిన ఈ బదిలీల్లో భాగంగా గణపురం ఎస్ఐగా పనిచేస్తున్న రేఖ అశోక్ ను భూపాలపల్లి వి ఆర్ కు బదిలీ చేశారు నూతనంగా నియమితులైన ఈ అశోక్ త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు చేపట్టండి

సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు గడువును పెంచాలి

కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా బాపు నాయక్

మంచిర్యాల,నేటిధాత్రి:మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలంలో వివిధ గ్రామాలలోని వేల ఎకరాల పత్తి పంట నిలిచిపోయిందని బాబు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.చేతికొచ్చిన పత్తి పంట కొనుగోళ్ళు ఆపితే దళారుల రాజ్యం పాలవుతుందని,పత్తి కొనుగోలు ప్రక్రియను మార్చి నెల చివరిదాకా కొనుగోలు సాగించాలని,లేకుంటే పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.జిల్లాలో ఇప్పటికి 40% పత్తి రైతుల ఇంటి వద్ద అలాగే నిల్వచేసి ఉన్నాయని,ఏదైనా అకాల వర్షం వాటిలితే పత్తి రైతులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు.అలాగే కూలీల కొరతతో పాటు రవాణా సమస్యల వల్ల పత్తి మొత్తం కొనుగోలు కేంద్రాలకు తరలించక పోయారని అధిక వర్షాలతో పత్తి ఉత్పత్తి ఆలస్యంగా జరిగిందని ఇప్పటికీ చేనులలో పత్తి ఉందని ఇలాంటి పరిస్థితుల్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను నిలిపివేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని కొనుగోలు కేంద్రాలు మూసివేస్తే ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలు చెప్పి రైతులను దోచుకునే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే కొందరు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ కు పత్తి కొనుగోలు చేస్తున్నారని,పత్తి పండించడానికి రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారని,సరైన ధర రాకపోతే అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి కోతలు విధించకుండా పత్తి కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఏదైనా సమస్య ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకొని మార్చి చివరి వరకు సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు గడువును పెంచాలని కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా బాపు నాయక్ డిమాండ్ చేశారు.

నేటిధాత్రి 9
NETI DHATHRI 9

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్దిష్ట ఆహార పదార్థాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్థాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్థాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..

ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్

వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్థాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్థ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు

షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్థాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కవట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.

వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హెమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రెయిన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు
బరువు నియంత్రణ
బీపీ నియంత్రణ
అదుపులో మధుమేహం
కొలెస్ట్రాల్ బ్యాలెన్స్
రక్త సరఫరా మెరుగుదల
వాపు ప్రక్రియకు చెక్
ఒత్తిడి మటుమాయం
నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల

తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.

అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.

ఇజ్రాయెల్– హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్–ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

అనేక పోషకాలు

తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.

విటమిన్–ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.

ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.

జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.

ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్

ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాక్‌రెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు

ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)

మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

పశ్చిమాసియా యుద్ధంపై
రాజకీయాలా

కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

- ●గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- ●అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- ●రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- ●విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- ●కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

తిరువనంతపురం, నేటిధాత్రి:
ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మోదీ మండిపడ్డారు. దేశ యువత సాధిస్తున్న విజయాలపై ఆయనకు అవగాహన లేదని పేర్కొన్నారు.

బుధవారం కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులంలో పర్యటించిన ప్రధాని మోదీ బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. ఇరాన్--ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. గల్ఫ్ దేశాల్లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ కోరుకుంటోందని విమర్శించారు.

ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మోదీ స్పష్టం చేశారు. విదేశాల్లో ఉన్న భారతీయులను సురక్షితంగా భారత్‌కు తీసుకొస్తామని, ఒక్కరినీ వదిలిపెట్టబోమని హామీ ఇచ్చారు. పశ్చిమాసియా సంక్షోభంలో చిక్కుకున్న భారతీయులకు సహాయం అందిస్తున్నామని తెలిపారు.

గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. భారతీయుల సేవలను గుర్తించి అక్కడి ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని పేర్కొన్నారు. భారతీయ రాయబార కార్యాలయాలు నిరంతరం పనిచేస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయని చెప్పారు.

దేశంలో డ్రోన్ల తయారీలో యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ నాయకత్వానికి అవగాహన లేదని మోదీ విమర్శించారు. కేరళతో పాటు అనేక రాష్ట్రాల్లో స్టార్టప్‌లు డ్రోన్ల తయారీలో ముందంజలో ఉన్నాయని తెలిపారు. సంకుచిత మనస్తత్వం గలవారు దేశ అభివృద్ధిని చూడలేరని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను మోదీ కోరారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు.

కేరళ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడంతో పాటు కొన్ని పథకాలను ప్రారంభించారు. అనంతరం తమిళనాడులో కూడా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.

ఇక త్వరలో తమిళనాడు, కేరళతో పాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటనలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

స్పీకర్ ఓంబిర్లాపై
అవిశ్వాసంపై చర్చ

- ●విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్
- ●స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడకుండా అడ్డుకున్నారని.. లోక్‌సభ అనేది దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ అనగానే? బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కలుగజేసుకుని.. ఎప్పుడు? ఎప్పుడూ? ఎప్పుడూ అని అడిగారు. ప్రధాని మోడీ, స్పీకర్ కుర్చీని విపక్ష సభ్యులు చాలాసార్లు చుట్టుముట్టారని, కాగితాలు విసిరారని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కానీ స్పీకర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారని పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలనే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సాగుతోంది. రవిశంకర్ ప్రసాద్ బుధవారం చర్చను ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు రావడం ఇది రెండోసారి మాత్రమే అని అన్నారు. 'స్పీకర్ వైఖరి, అవిశ్వాసాన్ని సాధనంగా ఉపయోగించకూడదు. డాక్టర్ అంబేద్కర్‌ను ఉటంకిస్తూ స్పీకర్‌కు గౌరవం ఉందని.. సభకు జవాబుదారీగా ఉంటారు. ఈ సభ అనేక ఒడిదుడుకులను చూసింది. ప్రతిసారీ పార్లమెంటు కొత్త ఎత్తులకు చేరుకుంది. ఈ సభలోనే 11 మంది ఎంపీలు బహిష్కరించబడ్డారు. అత్యవసర పరిస్థితి విధించబడిన బాధాకరమైన క్షణం కూడా ఉంది. ఈ సభ తన ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగించింది. నిన్న అక్కడి నుంచే హక్కుల గురించి చాలా చర్చ జరిగింది. వాజ్‌పేయి, అద్వానీ, మధు దండవతే లేదా చంద్రశేఖర్ అందరూ జైలులో ఉన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను వ్యతిరేకించి వాటిని అధిగమించిన ధైర్యవంతుడైన న్యాయమూర్తి హెచ్ ఆర్ ఖన్నా ఉన్నాడని వారు చాలా బాధపడ్డారు. జయప్రకాష్ నారాయణ్ మూత్రపిండాల వైఫల్యంతో ముంబైలోని జాస్లోక్ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు సూర్యరశ్మి చేయాలని సూచించారు. దీని కోసం ఆయన హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయనను గంటసేపు ఎండలో కూర్చోవడానికి అనుమతించారని రవిశంకర్ ప్రసాద్ గుర్తుచేశారు.

- ●క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- ●2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ●ఉగాదికి 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు

సంక్షేమం, అభివృద్ధిని
ప్రజల్లోకి తీసుకెళ్లండి

అమరావతి, నేటిధాత్రి:
అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో పలు అంశాలపై లక్ష్యాలను నిర్దేశించారు. గత 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చామని, ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని సీఎం సూచించారు. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గత పాలనలో ట్రూ-అప్ పేరిట విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ప్రస్తుతం ట్రూ-డౌన్ ద్వారా వినియోగదారులకు ఉపశమనం కల్పించామని చెప్పారు. విద్యుత్ ఛార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో 6 లక్షల సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఎం చెప్పారు. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే సిద్ధం కావాలని, మే 15 నుంచి సాగునీటిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మహిళల సాధికారత కోసం లక్షలాది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

రాష్ట్రంలో నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూగర్భజలాలు ఇటీవల పెరిగాయని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి జూన్ వరకు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును జూలై నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం దారుణం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి వెల్లడించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని అపహాస్యం చేసినట్టేనని పేర్కొన్నారు. రాజ్యాంగంలో మార్పులు కావాలని కాంగ్రెస్ కేంద్ర నాయకులు, రాహుల్ గాంధీ మాట్లాడుతున్నా, తెలంగాణలో దీనికి పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఒక పార్టీ నుంచి గెలిచి, మళ్లీ ఇంకో పార్టీ నుంచి పోటీ చేసిన విషయం స్పష్టంగా రుజువులున్నా కూడా స్పీకర్ ఇచ్చిన తీర్పు నవ్వుల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తీర్పులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని

సూచించారు. కేసీఆర్ తమకు ఇచ్చిన ఆదేశాలన్నింటినీ పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్నామని, పార్టీ ఫిరాయింపులపై కూడా పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. స్పీకర్ తీర్పుపై అన్ని అవకాశాలను ఉపయోగించి, జ్యుడిషియల్ రివ్యూకు వెళ్తామని స్పష్టం చేశారు.

ఆంధ్రాను అప్పుల కుప్ప చేసారు

- ●ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి
- ●పెట్టుబడుల పేరుతో మభ్య పెడుతున్నారు
- ●అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్
- ●మీడియా సమావేశంలో బాబు పాలనపై జగన్ విమర్శలు

అమరావతి, నేటిధాత్రి:
చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయన్నారు. తాను చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. 2023-2024లో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,36,486 కోట్లు అని తెలిపారు. 2023-2024లో రాబడులు రూ.1,70,767 కోట్లు, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది ఖర్చు రూ.2,49,906 కోట్లు అని, రాబడులు రూ.1,68,024 కోట్లు మాత్రమేనన్నారు.

వైసిపి మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ మరోవైపు ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నారని, చేస్తున్న అప్పుల్ని బయటకు రానీయకుండా దాచేసే ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పారు. 2024-25లో చేసిన బడ్జెట్ అప్పులు రూ.60,485 కోట్లని వీళ్ల ప్రభుత్వం చెబుతోందని, కాని కాగ్ మాత్రం ఆ ఏడాదిలో చేసిన అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పింది అని వైఎస్.జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు రూ.60,285కోట్లు అని అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గింది, ఖర్చులు పెరిగాయని విమర్శించారు.

సిఎం చంద్రబాబు వచ్చాక రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందన్నారు. రాబడులు తగ్గాయని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని తెలిపారు. కోవిడ్ ఉన్నా.. ఆదాయాలు తగ్గినా తాము హామీలు నెరవేర్చామని కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులు అమాంతం పెంచారని ధ్వజమెత్తారు. నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వరకు అప్పు తీసుకోవచ్చో కేంద్ర ప్రభుత్వం విధించే ఆ పరిమితి నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందని చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే సరిపోతుందని ఎద్దేవా చేశారు. మట్టిని, ఇసుక, భూములు, లిక్కర్ దేన్ని వదలడం లేదు అని ఆరోపించారు. అన్నింట్లో దోపిడీయేనన్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి ఎలా వస్తుంది, ప్రజలకు సంక్షేమం ఎలా అందుతుంది, వీళ్ల దోపిడికి వైజాగ్‌లో జరిగిన భూదోపిడీయే నిదర్శనం అని అన్నారు. ఓవైపు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తారని మండిపడ్డారు. అప్పులు చేస్తారు ? ఆ అప్పులు బయట పడకుండా దాచేసే ప్రయత్నం చేస్తారు అని నిప్పులుచెరిగారు. కాగ్ రిపోర్టులో అప్పులు రూ.81,082.51 కోట్లు, కానీ అసెంబ్లీలో రూ.60,485.40 కోట్లు ఉందన్నారు. సుమారు రూ.20 వేల కోట్లు వ్యత్యాసం ఉంది అని అన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాలతో ప్రజలు ఒరిగింది సున్నా అని విమర్శించారు. 2024-25లోనే పరిమితికి మించి రూ.17,953 కోట్లు అధికంగా అప్పులు తీసుకువచ్చారని? ఇక 2025-26 ఏడాదిలో పరిస్థితి ఇంతకన్నా కూడా ఘోరంగా ఉంది అని చెప్పారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ.3.2 లక్షల కోట్లు అని అన్నారు. తమ హయాంలో చేసిన అప్పుల్లో 96 శాతం అప్పులు ఈ రెండేళ్లలోనే చేశారు అని తెలిపారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. ఎవరు జాగ్రత్తగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించారు, ఎవరు ఆర్థిక వ్యవస్థను డ్యామేజ్ చేశారన్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు అని చెప్పారు. విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి, దోపిడీ కారణంగా రాష్ట్రానికి ఆదాయాలు రావడం లేదు అని అన్నారు. వనరులన్నింటినీ కూడా దోచేసి సొంత జేబులు నింపుకుంటున్నారు అని దుమ్మెత్తిపోశారు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లెటరైట్, గ్రానైట్, లిక్కర్, భూములు, అధిక రేట్లకు పీపీఏలు దేన్నీ వదిలిపెట్టడంలేదు అని చెప్పారు. దోపిడీ జరిగితే, ప్రభుత్వానికి ఆదాయాలు ఎలా వస్తాయి ? సంక్షేమం, అభివఅద్ధి ఎలా నడుస్తుంది ? అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో అత్యంత విలువైన భూములను కారుచవకగా కట్టబెడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు అని ఆరోపించారు. రూ.5 వేల కోట్ల విలువ చేసే 54 ఎకరాల ప్రభుత్వ భూములను చంద్రబాబు బంధువు కబ్జాచేస్తున్నారు అని జగన్ ఆరోపించారు. ప్రొక్లెయిన్‌లతో లెవల్ చేసి, ప్రభుత్వం పెట్టిన బోర్డులను పీకేసి ఆక్రమించుకుంటున్నారు అని అన్నారు. ఇంత బహిరంగంగా ఒక ముఖ్యమంత్రి, ఆయన బంధువు, లోక్‌సభ ఎంపీ కలిసి ప్రజల ఆస్తులను దోచేస్తున్నారు అని చెప్పారు. ప్రభుత్వంతోపాటు వ్యవస్థలన్నీ చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను రాబందుల్లా కొల్లగొడుతున్నారు అని ధ్వజమెత్తారు. ఆర్‌బీఐ అడ్వాన్స్‌లమీద ఆధారపడకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో,మినిమం బ్యాలెన్స్ నగదు నిల్వ ఉండే రోజులు పడిపోయాయన్నారు. ఏ కష్టాలు లేనప్పటికీ 2024-25లో నగదు నిల్వలున్న సమయం కేవలం 8 రోజులకు పడిపోయిందన్నారు. 365 రోజుల్లో 357 రోజులు మినిమం బ్యాలెన్స్ కూడా ట్రెజరీల్లో లేవు అని చెప్పారు.

తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్
కంపెనీ లిమిటెడ్

- ●ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ
- ●వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేయనున్నారు. హైదరాబాద్‌లోని మింట్ కంపౌండ్ ప్రాంతంలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త డిస్కమ్‌కు ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. విద్యుత్ రంగంలో ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త సంస్థ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. రైతు డిస్కమ్' ప్రధానంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను చూసుకుంటుంది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ వంటి తాగునీటి పథకాల కోసం అవసరమైన విద్యుత్ సరఫరాను ఈ సంస్థ నిర్వహించనుంది. అలాగే హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఊఓచాః) అవసరాలకు కూడా విద్యుత్ అందించే బాధ్యత ఈ సంస్థపై ఉంటుంది.

ఈ సంస్థ ద్వారా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేయడం, ట్రాన్స్‌ఫార్మర్లు , విద్యుత్ లైన్‌ల నిర్వహణ వంటి పనులు చేపడతారు. అదేవిధంగా విద్యుత్ వినియోగాన్ని లెక్కించడం, మీటర్ల నిర్వహణ చేయడం, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం వంటి బాధ్యతలను కూడా ఈ సంస్థ నిర్వర్తిస్తుంది. కొత్త సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు సభ్యులుగా ఉంటారు. వీరిలో తిరుపతి రెడ్డి, పీ. కృష్ణారెడ్డి, వంగూరు మోహన్ రావు, ఎన్. నరసింహులు వంటి అధికారులు డైరెక్టర్లుగా నియమించబడ్డారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, భారీ సాగునీటి ప్రాజెక్టులు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థపై భారం పెరుగుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా నిర్వహించేందుకు 'రైతు డిస్కమ్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తిరుమలపై అనకొండలను పంపిస్తున్న జగన్

తిరుపతి, నేటిధాత్రి:
తాడేపల్లి ఆదేవాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని, తిరుమలను లక్ష్యంగా చేసుకుని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిలో ఉన్న జగన్.. ఏడుకొండలపైకి అనకొండలను పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని అనకొండలు వచ్చినా ఆదిశేషుడి ముందు తోక ఆడించలేరని మండిపడ్డారు. 11 నెలల క్రితం జరిగిన ఘటనను నిన్న జరిగినట్లుగా కరుణాకర్ రెడ్డి నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పరకామణిలో చోరీకి యత్నించినప్పుడు పెంచలయ్య అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని మేం జైలుకు పంపాం. గతంలో రవికుమార్ దొరికితే మీరేం చేశారు? వాటాలు పంచుకుంది మీరు కాదా? విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ ద్వారా రవికుమార్ విజువల్స్‌ను మాయం చేసింది మీరు కాదా? శ్రీవారి హుండీలో కానుకలు పడకుండా వైకాపా కుట్ర చేస్తోంది' అని భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. తిరుమల పరకామణి చోరీ కేసుపై ఆనాడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నాటి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనుక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. 2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి.. భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకున్నారని తెలిపారు. ఆ దొంగ నుంచి శివశంకర్ డబ్బులు కొట్టేశారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను కాణిపాకంలో ప్రమాణం చేస్తానని.. కమిషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత ఉందని తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతేడాది జనవరి 11న పరకామణిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు యత్నించినప్పుడు తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. ఈ ఘటనను వక్రీకరించి పరకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, రూ.కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని ప్రకటనలో పేర్కొంది.

కేంద్రమాజీమంత్రి కావూరి మృతి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోమన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999